KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి |
| శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం |

శనివారం 17 అక్టోబర్ 2026 పేజీలు 16

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్








## స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి....

- సిబ్బంది కేటాయింపు, రాండమైజేషన్, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి

**విజయనగరం, అక్టోబరు 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు మొత్తం 12,944 మంది సిబ్బంది అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం 17,487 మంది సిబ్బందిని ప్రతిపాదించినట్లు తెలిపారు. వివిధ శాఖల నుంచి సిబ్బంది వివరాలను సేకరించి, నిబంధనల ప్రకారం విధులు కేటాయించాలని, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 121 వార్డులు, 322 పోలింగ్ స్టేషన్లు ఉండగా, మొత్తం 4,91,409 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన సిబ్బంది, ఎన్నికల సామగ్రి, మౌలిక సదుపాయాలు కల్పించి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఎన్నికల విధుల నుంచి మినహాయింపులు ..మిగతా 02లో



## పరిషత్ ఎన్నికలకు ఈ నెల 21 నుండి
# నామినేషన్ల స్వీకరణ

- సన్నద్ధతపై సమీక్షించిన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, అక్టోబరు 16 మనసులో మాట, :**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల మాన్యువల్‌ను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని, నిర్దేశిత గడువులోనే పనులన్నీ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని, నవంబర్ 3న ఎన్నికలు, 5న ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించామని, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఇంచార్జ్‌లుగా, ఎంపీడీఓలు అసిస్టెంట్ అథారిటీలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతుల బాధ్యతను పంచాయతీ రాజ్ ఎస్ఈకి, వాహనాల ఏర్పాట్లను ఉప రవాణా కమిషనర్‌కు అప్పగించామని పేర్కొన్నారు. అలాగే ఆయా జిల్లా ఉన్నతాధికారులు వారికి కేటాయించిన పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఫోటోలను వెంటనే తొలగించాలని, నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఆదేశించారు. సిబ్బంది నియామకం పూర్తయిందని, వారికి తక్షణమే శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్




### అంతుపట్టని "రాజ"కోట రాహస్యం

- అశోక్ బంగ్లా సాక్షిగా బయటపడ్డ టిడిపి, జనసేన విభేదాలు
- అడిగిన సీట్లు కేటాయించకపోవడంతో జనసేన నేతల సమావేశం బహిష్కరణ
- కన్నీటి పర్యంతరమైన పాలవలస యశస్వి
- ఎక్కడ తేల్చుకోవాలో అక్కడే తేల్చుకుంటామంటూ హెచ్చరించిన యశస్వి
- టీడీపీ మేయర్ అభ్యర్థిగా అవనాపు భార్గవి?



### బీసివై పార్టీ అభ్యర్థిగా కంచర్ల సుబ్బలక్ష్మి?



ముక్క శ్రావణి జివిఎంసీ మేయర్ అభ్యర్థి




### ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం....

- జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

# చీడికాడలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహణ....

**చీడికాడ, అక్టోబర్ 16, (మనసులో మాట)**



శ్రీ దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా చీడికాడ గ్రామంలోని శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం వద్ద సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు*50మంది చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి ఆశీస్సులతో పండితుల వేద మంత్రాల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యకు తొలి మెట్టు అయిన అక్షరాభ్యాసాన్ని ఇలా సామూహికంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులందరికీ సరస్వతీ మాత ఆశీస్సులతో విద్య, బుద్ధి, జ్ఞానం కలగాలని ఆలయ కమిటీ ప్రార్థించింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు అక్షర శ్రీ విద్యానికేతన్, చీడికాడ సంయుక్తంగా నిర్వహించారు. పూజా సామాగ్రిని కమిటీ సభ్యులే ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# సరస్వతి దేవి అలంకరణలో లలితాంబికా అమ్మవారి దర్శనం..

**ఎన్ఏడి , మనసులో మాట, అక్టోబర్ 16.**



నగర పరిధిలోని పంజాబ్ హోటల్ జంక్షన్ హైవే, సాయినగర్‌లో కొలువై ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. లలిత భక్తబృందం ఆధ్వర్యంలో మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ లలితాంబికా అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ రోజు ప్రత్యేకంగా చదువుల తల్లి సరస్వతీ దేవి కరుణాకటాక్షాలతో పిల్లలు విద్యాబుద్ధులను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిల్లలచే తల్లిదండ్రులు సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారి పూజ కార్యక్రమాలలో భాగంగా అమ్మవారి అలంకరణ దాతలు శ్రీమతి అండ్ శ్రీ గంగరాజు సరోజినీ దంపతులు కాగా, అన్నదాతలుగా లచ్చారావు, భాస్కరమ్మ విజయ్ కుమార్ కలిపి సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే ఆలయంలో చండీ హోమం కొరకు వెలగా అప్పలనాయుడు పద్మావతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా రామచంద్రమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**ఎలమంచిలి, సెప్టెంబర్ 16, మనసులో మాట,**





మెరుపులతల్లి ఎలమంచిలి గ్రామ దేవత శ్రీ రామచంద్రమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట శతకం పట్టు వద్ద శుక్రవారం నాడు ఘనంగా జరిగింది. శతకం పట్టు నుండి అమ్మవారి పుట్టక తీసి, ఊయల కట్టడం పండగ చేయడం అంత అదే ప్రదేశంలో జరుగు చుండడంతో అక్కడ చిన్న గుడి నిర్మాణం చేసి అమ్మవారిని పెట్టాలని పెద్దలు నిర్ణయం మేరకు ఈరోజు ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అయితే రామమ్మ, చంద్రమ్మ ఇద్దరూ కవల పిల్లల కావున ఇద్దరు విగ్రహాలు కూడా ప్రతిష్ట జరిగింది. ముందుగా గోపూజ, హోమం గావించి రాతి విగ్రహాలకు జలాధివాసం దాన్యాధివాసం క్షీరాధివాసం చేసి శాస్త్రక్తంగా పూజలు చేసి ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోరుమిల్లి సుబ్బారావు దంపతులు,పిల్లా రమాకుమారి రామకృష్ణ దంపతులు, ఆడారి రాధాకృష్ణ, మల్ల జగన్ గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కోరే అభ్యర్థనలను నిబంధనల మేరకే పరిశీలించాలని, గర్భిణులు, ప్రత్యేక వైద్య పరమైన సమస్యలు ఉన్నవారి వివరాలను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీసు, వైద్య, అత్యవసర సేవల సిబ్బంది విధులను కూడా పరిగణనలోకి తీసుకుని సమర్థవంతంగా సిబ్బంది కేటాయింపులు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, సామగ్రి తరలింపునకు అవసరమైన బస్సులను సమకూర్చుకుని, రూట్లను ముందుగానే ఖరారు చేయాలని, విశాఖపట్నం నుంచి కేటాయించిన బస్సుల



సమీకరణతో పాటు రవాణాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ఏర్పాట్ల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను సమయ పాలనతో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. సత్తిబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ. మురళి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ లవరాజు, జిల్లా విద్యాశాఖాధికారి యు. మణిక్యంనాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాద్, మున్సిపల్, జీఎస్‌డబ్ల్యూఎస్, ఆర్టీసీ, అగ్నిమాపక శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో 19 నామినేషన్లు దాఖలు మేయర్‌కు ఒకటి, వార్డులకు 18 నామినేషన్లు

**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**



నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం కార్యాలయం నందు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరిగింది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ ప్రక్రియలో మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మేయర్ అభ్యర్థిగా ఒకరు నామినేషన్ దాఖలు చేయగా, వార్డు మెంబర్లుగా 18 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఇందుకోసం కార్యాలయం మొదటి అంతస్థులో 8 కౌంటర్లు, రెండవ అంతస్తులో 8 కౌంటర్లు, 1 మేయర్ అభ్యర్థి కౌంటర్ ను ఏర్పాటు చేశారు. నామినేషన్ ప్రక్రియకు ముందు కమిషనర్ బాలస్వామి అన్ని కౌంటర్ల వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మరో రెండు రోజులపాటు జరగనుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశించిన నిబంధనలకు లోబడి నామినేషన్ దాఖలుకు అవసరమైన అన్ని పత్రాలను అభ్యర్థులు సిద్ధం చేసుకోవాలన్నారు. నామినేషన్ కేంద్రానికి అనగా నగరపాలక సంస్థ కార్యాలయానికి నిర్దేశించిన 100 మీటర్ల పరిధిలో అభ్యర్థితో సహా మరో ఇద్దరిని మాత్రమే అనుమతించబడునని తెలిపారు. ఇతరులను అనుమతించబోమని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారి పట్ల వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించిన దృశ్యాలను ఆధారంగా చేసుకుని పోలీసు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అందరి సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# గంజాయి మాఫియాపై అనకాపల్లి పోలీసుల ఉక్కుపాదం

- **సుమారు 70 లక్షల విలువగల 140 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని– ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు**








**అనకాపల్లి, అక్టోబర్ 16 మనసులో మాట,:**

జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి చేపట్టిన ప్రత్యేక నిఘా, ఉక్కుపాదం చర్యల్లో భాగంగా కశింకోట పోలీసులు, ఈగల్ టీమ్ సంయుక్తంగా భారీ గంజాయి అక్రమ రవాణాను చాకచక్యంగా భగ్నం చేశారు.
ఎన్‌హెచ్16 జాతీయ రహదారిపై నిర్వహించిన తనిఖీల్లో దాదాపు 140 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.
జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ
అక్టోబర్ 15 కశింకోట పోలీస్ స్టేషన్ సి.ఐ ఎ.స్వామి నాయుడుకి అందిన ముందస్తు, విశ్వసనీయ సమాచారం మేరకు ఈగల్ టీమ్ , కశింకోట పోలీస్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఎన్‌హెచ్16 జాతీయ రహదారిపై కశింకోట సమీపంలోని హప్ హోటల్ ఎదురుగా ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన కంటైనర్ లారీని ఆపగా, అందులోని ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోయేందుకు యత్నించారు అన్నారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు అని తెలిపారు.
వారిలో లారీ డ్రైవర్ సద్దాం హుస్సేన్ కాగా, మరొకరు 17 ఏళ్ల మైనర్ బాలుడు. ఉన్నారన్నారు. కంటైనర్ లారీని నిశితంగా పరిశీలించిన పోలీసులకు విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. ఎవరికీ అనుమానం రాకుండా డ్రైవర్ సీటు వెనుక భాగంలో ప్రత్యేకంగా ఒక రహస్య క్యాబిన్‌ను నిర్మించారు. అందులో దాచిన 28 ప్యాకెట్ల (మొత్తం 140 కేజీలు) గంజాయిని, రవాణాకు ఉపయోగించిన కంటైనర్ లారీని, ఒక ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్, ఒక కీప్యాడ్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
ప్రాథమిక విచారణలో రాజస్థాన్‌కు చెందిన కిసాన్ కిషన్ జీ కిషన్ జాట్ అనే ప్రధాన సూత్రధారి ఆదేశాల మేరకు వీరు ఒడిశా రాష్ట్రం నుంచి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయిని స్వీకరించినట్లు తేలింది. అనంతరం మర్రిపాలెం టోల్ ప్లాజా సమీపంలోని లేబై రోడ్డులో లారీ క్యాబిన్‌లో దాచి, రాజస్థాన్‌కు తరలించేందుకు పక్కా ప్రణాళిక వేసినట్లు వెల్లడైంది అన్నారు.
ఈ అంతర్రాష్ట్ర గంజాయి నెట్‌వర్క్‌లో ఉన్న ఇతర నిందితులు, సరఫరాదారుల వివరాలను వెలికితీసేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు వేగవంతం చేశారు.
పట్టుబడిన ప్రధాన నిందితుడు సద్దాం హుస్సేన్‌ను అరెస్ట్ చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. చట్టంతో సంఘర్షణలో ఉన్న బాలుడిని విశాఖపట్నంలోని జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు. ఈ కేసులో సకాలంలో స్పందించి చాకచక్యంగా గంజాయి రవాణాను అడ్డుకున్న కశింకోట సిఐ ఎ.స్వామి నాయుడు ని, ఈగల్ టీమ్ సభ్యులను, కశింకోట పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు నగదు రివార్డులను అందజేశారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పీ.వీ.వీ. నరసింహారావు, ఎస్.బి డీఎస్పీ వి.బాబ్జీరావు, ఎస్.బి సిఐ బాల సూర్యారావు, సిఐ స్వామి నాయుడు, ఈగల్ టీం ఇన్స్పెక్టర్ నారాయణరావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు.. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

- నామినేషన్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశం




**విజయనగరం, అక్టోబరు 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను, నామినేషన్ల స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణలో పారదర్శకత పాటించాలని, అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందిస్తూ, ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్య ధోరణికి తావివ్వకుండా, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ, అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భనలో మునిసిపల్ కమిషనర్ బాలస్వామి పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా సరస్వతీ కుంకుమ పూజలు

- చిన్నారులతో అక్షరాభ్యాసాలు...
- ప్రత్యేక పూజలు నిర్వహించిన వేద పండితులు దుర్గా శ్రీనివాస్ శర్మ



**ఆమదాలవలస, అక్టోబర్ 16 మనసులో మాట, ..**

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని గేదెల వాని పేట జంక్షన్ సుగర్ ఫ్యాక్టరీ దరిలో కొలువై ఉన్న శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీ దేవికి కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సరస్వతీ దేవి కి విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. దేవాలయం ప్రాంగణం లో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి 9 రోజులు అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా రోజుకొక అలంకారముతో శ్రీనివాస్ శర్మ భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకారముతో అమ్మవారి కి పూజలు నిర్వహించారు. పుస్తకాలు, పెన్నులు వందలాది మంది విద్యార్థులకు పంపిణీ చేసారు. చిన్నారులచే అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యాదేవి సరస్వతీ అమ్మవారి ఆశీస్సులను వేద పండితులు, ప్రధాన అర్చకులు బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ అందజేశారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులకు విద్యాబుద్ధులు, జ్ఞానసంపద, సద్బుద్ధి కలగాలని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవిని ఆరాధించడం విశేషమని, చిన్నారుల్లో విద్యపై ఆసక్తి, భక్తిభావం పెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని, అమ్మవారి నామస్మరణలు, పూజలతో దేవాలయం లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు, శ్రీ దుర్గా మాలలు ధరించిన భక్తులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రుల వేళ ఆధ్యాత్మిక శోభ.. అమ్మవారి దివ్య ఆశీస్సులతో గ్రామానికి శుభం

- డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు




**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మనసులో మాట, ..**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకులు డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన కుశాలపురంలో శుక్రవారం ఉదయం శ్రీ కనకదుర్గ అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. నవరాత్రులలో ఐదవ రోజైన శుక్రవారం అత్యంత శుభప్రదమైన రోజు కావడంతో, ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, శాస్త్రోక్తంగా కుంకుమార్చన జరిపించారు. ఈ దివ్యమైన పూజా కార్యక్రమంలో కుశాలపురం గ్రామంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు, మహిళలు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. పూజ అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు మరియు అన్నదానం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్మాత అయిన ఆ దివ్యశక్తి ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలనే సంకల్పంతో మన స్వగ్రామంలో ఈ కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇస్తోంది. స్త్రీ శక్తికి, సౌభాగ్యానికి ప్రతీక అయిన అమ్మవారికి నవరాత్రుల శుభవేళ కుంకుమార్చన చేయడం అత్యంత ఫలదాయకం. ఆధ్యాత్మికత అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా, సమాజంలో ప్రేమ, దయ, సేవానిరతిని పెంచాలి. దేవి అనుగ్రహంతో మన గ్రామం, మన చుట్టుపక్కల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో, సంతోషంగా వర్ధిల్లాలని జగజ్జననిని మనసారా ప్రార్థిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడటమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిసిసి హమాలీల దసరా బోనస్ చెల్లించాలని డిమాండ్

**పెదబయలు అక్టోబర్ 16 మనసులో మాట :**




పెదబయలు మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సివిల్ సప్లై హమాలీలకి దసరాకి బోనస్ మరియు స్వీట్ బాక్స్ బట్టలు వెంటనే మంజూరు చేయాలని జిసిసి హమాలీలు డిమాండ్ చేస్తున్నారు.9 నెలల నుండి పెండింగ్లో ఉన్న ఈ ఎగుమతి దిగుమతి రేట్లు పెంచుతూ అగ్రిమెంట్ చేయాలని గిరిజన ప్రాంతంలో వివిధ మండలాల్లో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ వద్ద సుమారు 35,40 సంవత్సరాల నుండి హమాలీల బియ్యం బస్తాలు ఎగుమతి, దిగుమతి వంటి పనులు చేస్తున్నారు. గిరిజనుల సకాలంలో ఆహార ధాన్యాలు సరఫరా చేయడంలో హమాలీలు చాలా కష్టపడుతూ మారుమూల ప్రాంతాలకు వాహనాల్లో కొండా కోనల్లో ఘాట్ రోడ్లలో బియ్యం బస్తాలు తీసుకెల్లి రోడ్లు లేని ప్రాంతంలో సైతం బియ్యం భుజాలపై మోసుకొని వెళ్లి బియ్యం సరఫరా చేస్తున్నారు. కానీ వారికి భుజాలపై మోసుకొని వెళ్లి బియ్యం సరఫరా చేస్తున్నారు.కానీ వారికి కష్టానికి తగ్గ ఫలితం దక్కలేదు నిన్న మొన్న వరకు గిరిజన సహకార సంస్థ పరిధిలో గోడౌన్స్ ఉండేవి . అప్పుడు ఎగుమతి దిగుమతి మరియు డీలర్ దగ్గర దిగుమతి చేసిన బస్తాలు ఒకే రేటు అమలు చేస్తూ దాన్ని నెలల చివరలో బిల్లు రూపంలో హమాలీలకు మూడు నెలలు డబ్బులు చెల్లించేవారు.గోడౌన్ సివిల్ లో సప్లై అధికారుల్లో కి వెళ్ళిన తర్వాత ఎగుమతి దిగుమతి మాత్రమే కార్పొరేషన్ నుండి బిల్లు ఇస్తూ డీలర్ దగ్గర ఎగుమతి చేసిన బస్తాలకు ఒకే రేటు అమలు చేస్తూ దాని నెలలు చివరలో బిల్లు రూపంలో హమాలీలకి మూడు పనులు డబ్బులు చెల్లించేవారు. గోడౌన్ సివిల్ సప్లై అధికారంలోకి వెళ్ళిన తర్వాత ఎగుమతి దిగుమతి మాత్రమే కార్పొరేషన్ నుండి బిల్లు ఇస్తూ డీలర్ దగ్గర దిగుమతి చేసిన సరుకులకు కాంట్రాక్ట్ ఇస్తారు మాకు సంబంధం లేదని చెప్తున్నారు కానీ కాంట్రాక్టర్ 3.4 నెలలకు ఒకసారి చెల్లిస్తూ బస్తాకు 14/ రూపాయలు ఇవ్వాల్సి ఉండగా 12:50 రూపాయలు మాత్రమే రేటు తగ్గించి హమాలీలకు చెల్లిస్తున్నారు. ఇలా కాకుండా గతంలో చెల్లించే విధంగా మూడు పనులు డబ్బులు ప్రతినెల 10 వ తారీకు కల్లా హమాలీలకి చెల్లించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అలాగే తొమ్మిది నెలల నుండి ఎగుమతి దిగుమతి కొత్త కూలీల రేట్లు పెంచుతూ అగ్రిమెంట్ చేయకుండా కార్పొరేషన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది వెంటనే కూలి రేట్లు పెంచుతూ కొత్త అగ్రిమెంట్ నిర్వహించాలని విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. దసరా సందర్భంగా ప్రతి హమాలీకి మూడు జతలు బట్టలు బోనస్ స్వీట్ బాక్స్ ఇవ్వాల్సిందిగా కోరుతూ మా యొక్క సమస్యలన్నీ సప్లై కార్పొరేషన్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి వెళ్లి మా సమస్యలను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. తమడిమాండ్స్ కూలి రేట్లు పెంచుతూ కొత్త అగ్రిమెంట్ చేయాలి,ఒకే బిల్లు విధంగా అమలు చేయాలి,దసరా బోనస్ మరియు స్వీట్ బాక్స్ మూడు జతల బట్టలు వెంటనే ఇవ్వాలి,పెండింగ్లో ఉన్న బకాయిలు వేతనం వెంటనే విడుదల చేయాలి అని కె. జగన్నాథం, నీలకంఠం,పి.లక్ష్మీన్, రఘు, డి.వెంకటరావు, రాములు, చిరంజీవి,పి.సత్యం, కృష్ణ, రాములు,పి.ఆనంద్, డి. గోపాల్ రావు, డి. త్రినాధ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాయపుర అగ్రహారం లో శ్రీ పరిదేశమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ





**సబ్బవరం, అక్టోబర్ 16, మనసులో మాట:**

సబ్బవరం మండలం రాయపురఅగ్రహారం లో శ్రీ పరిదేశమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది.

ఈ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి పిల్లల అప్పల నాయుడు ఆలయ ధర్మకర్త గా వ్యవహరిస్తుండగా, ఇక్కడి గ్రామ జనసేన పార్టీ నేత పిల్లల. అప్పల నాయుడు అమ్మవారి విగ్రహ దాత గా వ్యవహరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడి నూతన ఆలయంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత నెక్కెళ్ల చంటిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతన ఆలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ జానపద కళలు,కళాకారులను ప్రోత్సహించేందుకు మహిళల కోలాటం, తప్పిట గుళ్ళు లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వివిధ గ్రామాలనుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయి శ్రీ పరిదేశమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

అనంతరం భారీ స్థాయిలో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

## చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో శ్రీ కొట్టదుర్గమ్మ

**పాలకొండ,అక్టోబర్16, మనసులో మాట :**



శ్రీశ్రీశ్రీ పాలకొండ కోట దుర్గమ్మ అవతారం చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.
పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం
శ్రీ కోటదుర్గ అమ్మవారు శరన్నవరాత్రి ఆరవ రోజు
అక్టోబర్ 16, శుక్రవారం (ఆశ్వయుజ శుద్ధ షష్ఠి మూలా నక్షత్రం)
శ్రీ సరస్వతీ దేవి అలంకారం
శరన్నవరాత్రుల్లో ఆరవ రోజున శ్రీ కోటదుర్గ అమ్మవారు విద్యాదేవత సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రంతో కూడిన ఈ రోజు విశేష పర్వదినం.
తత్త్వం: సరస్వతి జ్ఞానానికి, వాక్కుకు, కళలకు అధిదేవత. వీణ కళకు, పుస్తకం శాస్త్ర జ్ఞానానికి, జపమాల ఏకాగ్రతకు, హంస మంచి చెడులను వేరు చేసే వివేకానికి ప్రతీకలు. జ్ఞానం వినయాన్ని పెంచాలి, అహంకారాన్ని కాదు అనేది ఈ రూపం బోధించే సందేశం.
మూలా నక్షత్రం: ఈ రోజున పుస్తకాలు, పెన్నులు, వాద్యాలను అమ్మవారి వద్ద ఉంచి పూజించడం, పిల్లలకు విద్యారంభం చేయించడం సంప్రదాయం.

**ధ్యాన శ్లోకం**

యా కుందేందు తుషార హార ధవళా
యా శుభ్ర వస్త్రావృతా
యా వీణా వరదండ మండిత కరా యా
శ్వేత పద్మాసనా |
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైః
సదా వందితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిఃశేషజాడ్యాపహా ||
భావం: మల్లె, చంద్రుడు, మంచు వలె తెల్లని కాంతి కలిగి, వీణ ధరించి, శ్వేత పద్మంపై కొలువైన, త్రిమూర్తులు సదా వందించే సరస్వతీ దేవీ, మా జడత్వాన్ని తొలగించి రక్షించుగాక.

**విద్యారంభ శ్లోకం**

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి |
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ||
భావం: వరాలనిచ్చే సరస్వతీ దేవీ, నీకు నమస్కారం. విద్యను ఆరంభిస్తున్నాను, నాకు సదా సిద్ధి కలుగుగాక.
ఉపాసన
నైవేద్యం: పరమాన్నం, చక్కెర పొంగలి, పులిహోర
అలంకరణ: తెల్లని వస్త్రాలు, తెల్ల మల్లెలు, తెల్ల కలువలు
జపం: "ఓం ఐం సరస్వత్యై నమః"
సందేశం: ఈ రోజు నేర్చుకునే గుణాన్ని, సత్యవాక్కును అలవరచుకుందాం. శ్రీ కోటదుర్గ అమ్మవారి అనుగ్రహంతో భక్తులందరికీ విద్యాబుద్ధులు, జ్ఞాన తేజస్సు కలగాలని కోరుకుంటున్నాము.

## మిథున్ రెడ్డిపై దాడిని ఖండించిన వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నేత అప్పారావు

**అచ్యుతాపురం అక్టోబర్ 16 మనసులో మాట.**



పుంగనూరు పర్యటనలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ పక్ష నేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, దాడులు మరియు దౌర్జన్యాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని ఆయన హెచ్చరించారు.
ఈ సందర్భంగా చోడిపల్లి అప్పారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి అధికార పార్టీ శ్రేణులు ప్రతిపక్ష అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా పుంగనూరులో ఉద్దేశపూర్వకంగా ఈ ఘర్షణలను సృష్టించారని, ఒక బాధ్యతాయుతమైన ఎంపీపైనే రాళ్లు, కర్రలతో దాడులకు తెగబడటం పాలకుల అరాచకత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఘర్షణల సమయంలో స్థానిక పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శాంతి భద్రతలను కాపాడటంలో విఫలమైన అధికారులపై మరియు ఎంపీ మిథున్ రెడ్డిపై దాడికి కారణమైన సూత్రధారులపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చోడిపల్లి అప్పారావు డిమాండ్ చేశారు.

## సర్ పేరుతో ఓటర్ల తొలగింపు ఆపాలి.. టిడిపి అధ్యక్షులు పల్లాతో వాగ్వివాదం

- 13 కోట్ల మంది ఓటర్ల హక్కులను కాపాడి బ్యాలెట్ పద్ధతి తీసుకురావాలి...

**ఎన్ఏడి , మనసులో మాట, అక్టోబర్ 16:**



ఓటర్ల సంక్షిప్త సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో దేశవ్యాప్తంగా ఓటర్లను తొలగించే చర్యలను నిలిపివేయాలని నవయానం బహుజన హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా దేశంలో సుమారు 13 కోట్ల మంది ఓటర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆ సంఘం ఆరోపించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి ఉన్న ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొంది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ఎన్. ధర్మారావు, కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ, సంయుక్త కార్యదర్శి ఎస్. అప్పారావు, సభ్యులు తదితరులు శుక్రవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందించారు. సర్వే పేరుతో ఓటర్లను జాబితాల నుంచి తొలగించడం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును హరించడమేనని వారు పేర్కొన్నారు. 2023లో తీసుకొచ్చిన ఎన్నికల చట్ట సవరణలను రద్దు చేయాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల స్థానంలో బ్యాలెట్ పత్రాల విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించే ముందు సంబంధిత ఓటరుకు పూర్తి సమాచారం అందించి, అభ్యంతరాలు తెలిపేందుకు తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల ఓటు హక్కుకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అయితే ఈసీ 13 కోట్ల ఓట్లను తొలగించగా, అటువంటిది ఏమీ లేదని పల్లా పేర్కొనడం విశేషం. దీంతో కొంతసేపు పల్లాకు, సంఘం సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, దాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల కమిషన్లను రద్దు చేయాలి.. 2023 ఎన్నికల కమిషన్ చట్టాన్ని రద్దు చేయాలి

- జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలి
- ఓటును నమ్ముకోండి - అమ్ముకోవద్దు
- ప్రజాస్వామ్య పరిరక్ష ఐక్యవేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి

**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**



కేంద్ర ప్రభుత్వ విధానాలకు విసిగి చెందిన యువతలో వచ్చిన పెను మార్పే క్రాక్రోచ్ జనతా పార్టీ పుట్టుకకి కారణమని, క్రాక్రోచ్ పార్టీ చేపట్టిన ఉద్యమాల ఫలితంగా ప్రజల్లో చైతన్యం పెరిగిందని ప్రజాస్వామ్య ఐక్యవేదిక వ్యవస్థాపకులు ,జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లను తక్షణమే రద్దు చేయడంతో పాటు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను విధుల నుండి తొలగించాలని, 2023 ఎన్నికల కమిషన్ నియామక చట్టాన్ని రద్దుచేసి, నూతన ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేయాలని,ఈ మధ్యకాలంలో జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికలను రద్దుచేసి మరల ఎన్నికలు నిర్వహించాలని డాక్టర్ బ్రహ్మారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో ఓటును నమ్ముకోండి.. అమ్ముకోకండి గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు.అనంతరం డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఓటు ద్వారా పాలకులను ఎన్నుకొనే ఒక గొప్ప అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందని,అంతటి గొప్ప ఓటు హక్కును నోట్లకు అమ్ముకోకుండా మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటుకు నోటు నేరమని, ఒకవేళ అభ్యర్థులు నచ్చకపోతే ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా నోటాకు వేయాలని సూచించారు.నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఆ ఎన్నిక చెల్లదని చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్రం తీరు వల్ల దేశంలో ఒక అశాంతి వాతావరణ నెలకొందని, దేశం యావత్తు వ్యతిరేకిస్తున్న కేంద్రం మాత్రం జ్ఞానేశ్ కుమార్ వెనకేసుకు వస్తుందని ఆయన మండిపడ్డారు.దేశంలో జరుగుతున్న యువతరం చేస్తున్న ఆందోళనలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

## మొబైల్ షాపుల మోసం కేసులో ముగ్గురికి జైలు శిక్ష విధించిన కోర్టు

**ఎన్ఏడి, మనసులో మాట, అక్టోబర్ 16:**



మొబైల్ షాపుల వ్యాపారం పేరుతో మోసం, బెదిరింపులకు పాల్పడిన కేసులో ముగ్గురు నిందితులకు విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ కోర్టు జైలు శిక్ష విధించింది. ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో 2019లో నమోదైన కేసులో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కమ్ ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి గురువారం సాయంత్రం తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం, కాకాని నగర్‌కు చెందిన కుర్మాన మంజుల మొబైల్ షాపు వ్యాపారంలో పెట్టుబడి పెట్టారు. వ్యాపారం నష్టాల్లో నడుస్తున్నట్లు తెలుసుకున్న అనంతరం సహాయం కోరగా, నిందితుడు దుగ్గరాజుపట్నం వెంకట సుబ్రహ్మణ్యం తనను ఫోన్‌లో అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధించాడని, పోలీసు కానిస్టేబుల్‌తో కలిసి ఇంటికి వచ్చి బెదిరించాడని ఆమె ఫిర్యాదు చేశారు. అనంతరం వివిధ ఫోన్ నంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా మొబైల్ షాపుల విక్రయానికి సంబంధించి రూ.24 లక్షలు చెల్లించడంతో పాటు సుమారు 6.5 తులాల బంగారం ఇచ్చినట్లు బాధితురాలు పేర్కొన్నారు. అయితే షాపులను వేరొకరికి విక్రయించినట్లు తెలుసుకుని డబ్బు, బంగారం తిరిగి ఇవ్వాలని కోరినా స్పందించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసులో సెక్షన్లను మార్చి దర్యాప్తు కొనసాగించారు. తీర్పులో ఏ1 దుగ్గరాజుపట్నం వెంకట సుబ్రహ్మణ్యానికి ఐపీసీ 509 సెక్షన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంలోని 3(2)(వా) సెక్షన్ కింద రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మరో నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఏ2 మెదూరి విజయ్‌కుమార్, ఏ3 అల్లాడ కనకలతలకు ఐపీసీ 420 సెక్షన్ కింద ఒక్కొక్కరికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మూడు నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. బాధితురాలికి మొత్తం రూ.20.26 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఇందులో ఏ2 రూ.4.26 లక్షలు, ఏ3 రూ.16 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కేసులో ఎస్సీ, ఎస్టీ సెల్ 2 ఏసీపీ డి. గురుమూర్తి దర్యాప్తు అధికారి కాగా, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీసెట్టి మీనా కోర్టులో వాదనలు వినిపించారు.

# కాలువలు, బీచ్‌లలో ఈతకెళ్లొద్దు: కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మనసులో మాట. :**



దసరా సెలవుల నేపథ్యంలో జిల్లాలోని కాలువలు, బావులు, జలపాతాలు, సముద్రతీరాలు (బీచ్‌లు), నదులు, రిజర్వాయర్లు, ఇతర నీటి వనరుల్లో ఈత కొట్టడానికి వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల ప్రకారం పాఠశాలలు, కళాశాలల సెలవుల నేపథ్యంలో తల్లిదండ్రులు, ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కోరారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో నీటి వేగం, లోతు, అడుగు భాగంలో ఉన్న పరిస్థితులు తెలియకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, అలాగే తీరప్రాంత బీచ్‌లు, లోతైన బావుల్లో జారిపడటం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఒంటరిగా నీటి ప్రదేశాలకు వెళ్లనివ్వకూడదని, ప్రమాదకరమైన నీటి ప్రదేశాలు, బీచ్‌ల వద్ద సెల్ఫీలు తీసుకోవడం, నీటిలోకి దూకడం వంటి సాహసాలు చేయడం పూర్తిగా నివారించాలని సూచించారు. సెలవుల కాలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ప్రమాదకర ప్రదేశాలను 'డేంజర్ జోన్స్'గా గుర్తించి "ఈత కొట్టడం నిషేధం" అని స్పష్టమైన హెచ్చరిక బోర్డులతో పాటు అత్యవసర సంఖ్యలు 112, 108 లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమైన బీచ్‌లు, స్నానఘట్టాల వద్ద పోలీసులు, ఫైర్, సిబ్బందితో పాటు లైఫ్‌గార్డ్స్, రెస్క్యూ పరికరాలను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. నీటి ప్రవాహాలు ఉన్న ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని నీటిపారుదల శాఖను ఆదేశించామని, ప్రజలు ప్రమాదంలో ఉన్నట్లు కనిపిస్తే వెంటనే అత్యవసర నంబర్లకు సమాచారం అందించాలని, శిక్షణ లేకుండా నీటిలోకి దూకి రక్షించే ప్రయత్నం చేయకూడదని కోరారు.

# దేవరాపల్లి ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- జడ్పీటిసి బీసీ మహిళ, ఎంపీపీ జనరల్
- ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు

**దేవరాపల్లి, అక్టోబర్ 16 (మనసులో మాట) :**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ స్థానాలకు ఇప్పటికే రిజర్వేషన్లను ఖరారు చేయడంతో అభ్యర్థుల ఎంపికపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. పోటీ రసవత్తరంగా ఉండటంతో బలమైన అభ్యర్థులను నిలబెట్టేందుకు ఇటు వైఎస్సార్సీపీ, అటు కూటమి పార్టీలు గట్టిగా కసరత్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యం లోనే ప్రస్తుత రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా అభ్యర్థులను బరిలో నిలిపేందుకు బిజీబిజీగా చర్చలు సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా దేవరాపల్లి మండల జెడ్పీటీసీ స్థానాన్ని బీసీ మహిళకు, ఎంపీపీ స్థానాన్ని జనరల్ కు కేటాయించారు. దేవరాపల్లి మండలంలోని రైవాడ, వేచలం, పెదనందిపల్లి, దేవరాపల్లి1, ఎం. అలమండ ఎంపీ టీసీ స్థానాలు జనరల్ మహిళకు, ఎ. కొత్తపల్లి, వాకపల్లి, మామిడిపల్లి బీసీ మహిళకు ఖరారు చేశారు. మారేపల్లి, కొత్తపెంట, ముషిడిపల్లి బీసీ జనరల్ కు, కాశీపురం, కలిగొట్ల, చింతలపూడి, తెనుగుపూడి స్థానాలను జనరల్ కు కేటాయించారు. దేవరాపల్లి2 ఎస్సీ జనరల్, గరిశింగి స్థానాన్ని ఎస్టీ జనరల్ కు కేటాయించారు.

# దీనదయాళపురంలో శ్రీ రాజరాజేశ్వరి దేవిగా విజయదుర్గాదేవి

- గౌతమీ గ్రామ సేవాసంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

**విశాఖపట్నం సిటీ, అక్టోబరు 16 (మనసులో మాట ) :**





శరన్నవరాత్రి మహోత్సవాలతో 17వ వార్డు దీనదయాళపురం భక్తిభావ పరిమళాలను వెదజల్లుతోంది. ఆదిపరాశక్తి ఆరాధనలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉత్సవాల్లో ఆరో రోజు షష్ఠి సందర్భంగా శుక్రవారం శ్రీశ్రీ విజయదుర్గాదేవి శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గౌతమీ గ్రామ సేవాసంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆరోరోజు అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కుంకుమ పూజల్లో పాల్గొని భక్తిప్రపత్తులను చాటుకున్నారు. మధ్యాహ్నం నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం, కాత్యాయనీ హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షాల నడుమ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని సంఘం అధ్యక్షుడు యల్లమిల్లి సురేష్ తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు అప్పారి శ్రీరామ్ కుమార్, మరిడిశెట్టి, సూర్యప్రభాకరరావు, అనిల్, ఇల్లీపిల్లి శ్రీనివాసరావు, నల్లజర్ల నాగేశ్వరావు, భద్రి, సత్తార్, ఈశ్వరమ్మ, నాని తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# కరువు మండలానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవి..






- ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

**మునగపాక, అక్టోబర్ 16, మనసులో మాట**

మునగపాక మండలం లో మునగపాక తాసిల్దార్ కార్యాలయం వద్దు శుక్రవారం ఉదయం ఖరీఫ్ లో నష్టపోయిన రైతులతో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం తహసిల్దార్ కి వినతిపత్రం అందజేసాము. వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరువు మండలంగా ప్రకటించి ఈపాటికి ప్రభుత్వం ఖరీఫ్ పంట అంచనాలు వెయ్యటానికి ఎన్యూమేషన్ కి పంపించాలి కాదు కదా ఈరోజు కూడా కరువు మండలం గా ఉన్నప్పటికీ ఖరీఫ్ పంట పొలాలు పోయినప్పటికీ కూడా ఇంకా ప్రభుత్వ అధికారులు పరిశీలనకు పంపించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించి ఉన్నది కాబట్టి ఖరీఫ్ పంటలు పోయావి కాబట్టి పోయిన పంట పొలాలకి ఇతర పంటలకు ఎకరాకి 30 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని అలాగే రైతులు ఎప్పటికీ ముందు కాఫ్ ఇన్సూరెన్సులు కట్టి ఉన్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెల్లించాలి ఇప్పటివరకు ఇన్సూరెన్స్ నిచెల్లించలేదు వెంటనే క్లైమ్ చెల్లించాలి నూటికి ఎనభై శాతంగా కౌలు రైతులే ఈరోజు వ్యవసాయంలో ఉన్నారు. వారికి సీసీర్ సీ ద్వారా కాకుండా గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించి ఖరీఫ్ నష్టపరిహారం కౌలు రైతులకు కూడా చెల్లించాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కౌలు సంఘం మండల నాయకులు వేగి శివ, వ్యవసాయ సంఘం కార్మిక సంఘం మండల నాయకులు టెక్కలి జగ్ అప్పారావు తదితర రైతులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం మేయర్ పీఠంపై జనసేన గురి..ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నా ఆశావాదులు...

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మనసులో మాట...**





శ్రీకాకుళం రాజకీయాల్లో మొట్టమొదట తెలుగు దేశం పార్టీ నుంచి కాకుండా కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి మేయర్ పదవి మహిళలకు కేటాయించడంతో రాజకీయాలు వేడెక్కాయి. అధికారం కోసం జనసేన పార్టీ నుంచి చాలామంది నాయకులు ఆశావాదులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా లో ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ మొదట టిక్కెట్ ఆశించి అధిష్ఠానం తో పలుమార్లు కలుస్తూ వచ్చారు. మేయర్ పదవి మహిళలకు కేటాయించడంతో దానేటి శ్రీధర్ భార్య దానేటి రాధారాణి పేరు ఒక్కసారిగా చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో శ్రీమతి పొట్నూరు ప్రశాంతి పేరు మేయర్ పోటీలో వినిపిస్తుంది. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీనే ఊపిరిగా భావించి, ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న శ్రీకాకుళం జనసేన పార్టీ ఇంచార్జ్ కోరాడ సర్వేశ్వర రావు సతీమణి అయిన పొట్నూరు ప్రశాంతిని శ్రీకాకుళం మేయర్ పీఠం వరించనుందనే వార్త జిల్లా రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఒంగోలు మేయర్ పీఠంపై వైకాపా నుండి జనసేనలోకి వచ్చిన బాలినేని శ్రీనివాసరావు ఉన్నా జనసేన తన ఊపిరిగా భావించిన రాయపాటి అరుణ పేరు ఏవిధంగా ఖరారైందో, అదే విధంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ పదవిని కైవసం చేసుకునేందుకు జనసేన పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ రేసులో పొట్నూరు ప్రశాంతి పేరు పార్టీ అధిష్ఠానం దృష్టిలో ఉండటం, జనసేన శ్రేణుల్లో అపారమైన ఉత్సాహాన్ని, నూతన ఉత్తేజాన్ని నింపుతోంది. ప్రజా సంక్షేమమే అజెండాగా.. కార్యకర్తల బలంతో ముందంజలో.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, క్షేత్రస్థాయిలో పార్టీ జెండా మోస్తూ, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడిన కుటుంబంగా కోరాడ సర్వేశ్వర రావు దంపతులకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉంది. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతి కార్యకర్తను కలుపుకుపోతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పొట్నూరు ప్రశాంతికి మేయర్ పదవి ఇస్తే.. శ్రీకాకుళం నగర అభివృద్ధి వేగవంతం అవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలుగు దేశం పార్టీ నుంచి శ్రీకాకుళం మేయర్ పదవికి ఎన్నో ఆశలు పెట్టుకున్న కొంతమంది నేతలు నిరాశ లో కూరుకుపోగా, జనసేన పార్టీ నుంచి ఇప్పుడిప్పుడే అనేక మంది నేతలు పోటీలో మేము న్నామంటూ తెర మీదకు వస్తున్నారు.

# దుర్గాదేవి అమ్మవారి సారె ఊరేగింపు.....

**చీడికాడ, అక్టోబర్ 16, (మనసులో మాట)**



మండలంలో బయలు పూడి గ్రామంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవి అమ్మవారి సారె ఊరేగింపు జరిగింది ఈ సారె మహిళలు గ్రామ పురవీధుల్లో వివిధ వంటకాలను ఊరేగించారు ఆదివారం దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం మధ్యాహ్నం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు అన్న సమారాధన కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు ఈ సారె ఊరేగింపులో అమ్మవారి, పోతురాజు వేషాలు ప్రజలను ఆకట్టుకున్నాయి

# మున్సిపాలిటీలో నామినేషన్ పడింది

**ఎలమంచిలి, సెప్టెంబర్ 16, మనసులో మాట,**



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ప్రకటించడంతో 16వ తేదీ నుంచి 18 వరకు సాగే నామినేషన్ల పర్వంలో ఎలమంచిలి మున్సిపాలిటీ నుండి మొదటి రోజైన శుక్రవారం నాడు జనసేన పార్టీ నుండి చైర్ పర్సన్ అభ్యర్థి కర్రీ ఝాన్సీ తమ నామినేషన్ అట్టహాసంగా వేశారు. తన నివాసం ఉంటున్న స్టేషన్ రోడ్ లో సౌజన్య అపార్ట్మెంట్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నాయకులు, కార్యకర్తల మధ్య ఊరేగింపుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని తమ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మరియు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నడుచుకోవడం జరుగుతుందని కూటమి నుండి మొదటినుంచి తనకే చైర్ పర్సన్ టికెట్ అని చెప్తాకు వచ్చారని ఆ నమ్మకం పైనే తాను ఈరోజు నామినేషన్ వేయడం జరిగిందని విలేకరులకు తెలియజేశారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలంతా తనకు మద్దతు పలికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అయితే కూటమి పార్టీల నుండి బీజేపీకి చెందిన పిల్లా రామాకుమారి పేరు ఖరారు అయిందని బయటకు అనుకుంటున్నా, కర్రీ ఝాన్సీ జనసేన నుండి చైర్పర్సన్ అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో నాయకులను కార్యకర్తలను ఓటర్లలోను స్తబ్దత ఏర్పడింది. కూటమి అధిష్టాన నాయకులు చైర్ పర్సన్ అభ్యర్థి ఇంకా ఎవరు ఏ పార్టీ నుంచి అనేది అధికారికంగా ప్రకటించకపోవడంతో అయోమయంలో పడ్డారు. ఏది ఏమైనా నామినేషన్లు ఎంత మంది వేసిన ఉపసంహరణల గడువు ముగిసే వరకు ఎవరు పోటీలో ఉంటారన్నది పూర్తిగా తెలియాల్సి ఉంది. కర్రీ ఝాన్సీ నామినేషన్ కార్యక్రమంలో జనసేన నాయకులు బొడ్డపు శ్రీను, ఊటకూటి రమేష్, ఝాన్సీ కుటుంబ సభ్యులు, సొంత గ్రామమైన సోమ లింగ పాలెం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా చైర్మన్ అభ్యర్థిగా చింతకాయల పద్మావతి నామినేషన్

- బ్రహ్మరథం పట్టిన ఎన్డీయే కూటమి నాయకులు
- పాల్గొన్న ఎంపీ విజయ్, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, బీజేపీ నేత సతీష్







**నర్సీపట్నం :అక్టోబర్ 16 (మనసులో మాట)**

మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థిగా చింతకాయల పద్మావతి నామినేషన్ దాఖలు కార్యక్రమం అత్యంత అట్టహాసంగా జరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు ఏకతాటిపై నిలిచి ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ నామినేషన్ ఘట్టానికి రాజ్య సభ సభ్యులు చింతకాయల విజయ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, బీజేపీ ముఖ్య నాయకులు సతీష్ విశేషంగా హాజరయ్యారు. కూటమి నాయకులు, వేలాది కార్యకర్తల భారీ కోలాహలం మధ్య ఉత్సాహ భరితమైన వాతావరణంలో పద్మావతి నామినేషన్ వేశారు. మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పాల్గొనడం, అభ్యర్థికి అండగా నిలవడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఎన్నికల కోడ్ నిబంధనలను పక్కాగా పాటించాలి : అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ప్రసాద్

- ఉల్లంఘులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**దేవరాపల్లి, అక్టోబర్ 16, (మనసుల మాట) :**



వచ్చేనెల మూడున జరగనున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో పక్కాగా ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్ కె వి ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా మండల ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈనెల 19 నుంచి 23 వరకు నామినేషన్లు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 24 పరిశీలన, 27న ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం తుది అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తామన్నారు. నవంబర్ 3న ఎన్నిక నిర్వహించి, 5న కౌంటింగ్ చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎస్ మంజులవాణి, ఏ ఆర్ ఓ గా ఎస్ కె వి ప్రసాద్, (ఎంపీడీఓ ), తహసీల్దార్ పి. లక్ష్మీదేవిని ఉన్నతాధికారులుగా నియమించారు. ఎన్నికల నియమావళి కమిటీ సభ్యులుగా ఎంపీడీవో వరప్రసాద్, తహసీల్దార్ లక్ష్మీదేవి,ఎస్ఐ వి. సత్యనారాయణ ఉంటారన్నారు. గ్రామాల్లో ఫ్లెక్సీలు, శిలాఫలకాలు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వెయ్యాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు.

# గుల్లేపల్లి లో ఉద్రిక్తత _ "కిక్ వైన్స్" ను తొలగించాలని మహిళల ఆందోళన






**సబ్బవరం,అక్టోబర్16, మనసులో మాట:**

సబ్బవరం మండలం గుల్లేపల్లిలో" కిక్ వైన్స్ " మద్యం షాప్ ను ప్రజావాసాల నుంచి వెంటనే తొలగించాలని కోరుతూ ఆ ప్రాంత మహిళలు మాజీ ఎంపిపి బోకం. సూర్య కుమారి తో కలిసి శుక్రవారం ఆందోళనకు దిగారు.

దీంతో సబ్బవరం _ గుల్లేపల్లి రోడ్డు ను అనుకుని ఉన్న ఈ మద్యం షాప్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

ఈ విషయం తెలుసుకున్న సబ్బవరం శాంతి భద్రత ల పోలీసులు, ఎక్సైజ్ & ప్రొహిబిషన్ శాఖ పోలీసులు భారీ ఎత్తున మోహరించారు.

వారిని చూసిన మహిళలు మరింత రెచ్చిపోయి ఇక్కడి కిక్ వైన్స్ తొలగించ కుంటే ఆందోళన తీవ్ర తరం చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మహిళలకు మద్దతుగా మాజీ ఎంపిపి సూర్యకుమారి మీడియా తో మాట్లాడుతూ ఇక్కడి ప్రజల నివాసాలను అనుకుని ఏర్పాటు చేసిన ఈ మద్యం షాప్ వల్ల రాత్రి వేళ్ళల్లో మద్యం సేవించిన వారు మతి తప్పి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు, తన దృష్టికి వచ్చిందన్నారు.

మరో ఇద్దరు మహిళలు మాట్లాడుతూ ఇక్కడి మద్యం షాప్ వల్ల తమ కుటుంబాలకు చెందిన యువకులు ,విద్యార్థులు తప్పు దారి పడుతున్నారని, మహిళలు కు రక్షణ కరువయ్యిందనీ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోక పోవటం,అన్యాయమన్నారు.

*సబ్బవరం ఎక్సైజ్ & ప్రోహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరణ *

*సబ్బవరం ఎక్సైజ్ & ప్రోహిబిషన్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 2024 _ 25 ఏడాదికి గుళ్ళేపల్లి "కిక్ వైన్స్" ను ఈ ఏడాది,2025 _ 26కు అదే మద్యం షాప్ కాంట్రాక్టర్లకు కేటాయించామన్నారు.

అయితే అక్కడి "కిక్ వైన్స్" తొలగించాలంటూ మహిళలు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కు, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారని, దీంతో ఆ మద్యం వ్యాపారులకు నోటీసులు జారీ చేశామని, వారు షాప్ తరలించకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ వివరణ ఇచ్చారు.

# దేశవ్యాప్తంగా దళిత దేవాలయ ప్రవేశ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేస్తారు.
- ఇండియా కూటమిలోని లెఫ్ట్ పార్టీలతో సీట్లు సర్దుబాటు చేసుకుంటాం.
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ వెల్లడి.

**ఎన్ఏడి, మనసులో మాట, అక్టోబర్ 16.**




దేశవ్యాప్తంగా ఏడాది పాటు దళిత దేవాలయ ప్రవేశ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తామని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. శుక్రవారం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో (వి జె ఎఫ్) మీడియాతో మాట్లాడారు. భారతదేశంలో కులాలు ముందు పుట్టాయా, లేక మనుషులు ముందు పుట్టారో అర్థం కావడం లేదన్నారు. సువిశాల భారతదేశంలో వందేళ్ల క్రితం మురుగన్ అనే ఒక పంచముడు అక్టోబర్ 13, 1925లో తిరుచానూరు ఆలయ ప్రవేశం చేసి కర్పూర హారతి ఇచ్చాడని పేర్కొన్నారు. అతనిపై సెక్షన్ 295పై కింద కేసు నమోదు చేసి, తిరుపతి సబ్ జైల్లో పెట్టారన్నారు. ఈ విషయాన్ని ప్రముఖ ఇంగ్లీష్ దినపత్రిక పతాక శీర్షికలో వార్త ప్రచురించడం జరిగిందన్నారు. చక్రవర్తుల రాజగోపాలాచారి తిరుపతికి వచ్చి, కోర్టులో మురుగన్ తరఫున గట్టిగా వాదనలు వినిపించి శిక్ష పడకుండా చేశారన్నారు. అంటరానితనం, పోలీసులు, కేసులు గురించి ప్రస్తావిస్తూ, 4 పేజీల లేఖను మహాత్మా గాంధీ రాయడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ తిరుపతికి వచ్చి, గొప్ప సభ నిర్వహించి, 33 మంది దళితులతో కలిసి తిరుచానూరు ఆలయ ప్రవేశం చేశారని తెలిపారు. భారతదేశ చరిత్రలో మురుగన్ నిలబడ్డాడని గుర్తు చేశారు. అయోధ్య, వారణాసి, మదురై, కేదారినాథ్, సింహాచలం, ఢిల్లీ, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో దళిత దేవాలయ ప్రవేశ శతాబ్ది సభలు జరుపుతామన్నారు. సమాజంలో సమానత్వాన్ని కోరుకునే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, న్యాయ కోవిదులు, మేధావులు హాజరవుతారని వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం అవినీతి మయంగా తయారైందని చింతామోహన్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి విశేష అధికారాలను కట్టబెట్టిందన్నారు. దాన్ని సుప్రీం కోర్టు కూడా సమర్థించిందన్నారు. శేషన్ వంటి అధికారులు కరువయ్యారన్నారు. ప్రస్తుత ఎన్నికల ప్రధాన అధికారి బిజెపికి తొత్తుగా పనిచేస్తున్నారని విమర్శించారు. కేరళ క్యాడర్ కు చెందిన ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయన్నారు. రేపోమాపో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఎస్ఐఆర్ పేరుతో దేశంలో 13 కోట్ల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ ప్రజలు తమ ఓటు హక్కు కోల్పోయారని తెలిపారు. ఏపీలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేస్తారని పేర్కొన్నారు. ఇండియా కూటమిలోని లెఫ్ట్ పార్టీలతో సీట్లు సర్దుబాటు చేసుకుంటామని మీడియా ప్రతినిధి అడిగిన ఓ ప్రశ్నకు చింతామోహన్ బదులిచ్చారు.

**బంగారంపై రుణాలు. ధరలు**

వరి ఎక్కువగా పండించే ఏపీలో కిలో బియ్యం రూ.80/పలుకుతోందని, కూటమి ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వం ధరలను అదుపు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కిలో బియ్యం రూ.20/ ఉండేదన్నారు. బిజెపి, కూటమి ప్రభుత్వాల పాలనలో నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని తాకుతోందని చెప్పారు. దేశంలో ఆర్థిక సంక్షోభం మొదలైందన్నారు. కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి తీసుకున్న 16.50 లక్షల కోట్ల రూపాయలను బిజెపి ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. రైతులు బంగారం కుదరపెట్టినా రెండు లక్షలకు మించి అప్పు ఇవ్వడం లేదన్నారు. బంగారంపై రుణ సదుపాయం పై ఆంక్షలు పెట్టడంపై చింతామోహన్ మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షులు సూర్యారావు పాల్గొన్నారు.

# అన్‌రిజర్వ్డ్ పేరుతో గిరిజన ప్రాంతాల్లో ప్రజాప్రాతినిధ్యానికి అన్యాయమా?

- 17 ఎంపీటీసీ స్థానాలపై ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పష్టత ఇవ్వాలి సుజాత సల్మాన్ డిమాండ్

**అరకులోయ అక్టోబర్ 16 (మనసులో మాట):**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో 17 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లు, స్థానాల వర్గీకరణపై నెలకొన్న సందేహాలను ప్రభుత్వం వెంటనే నివృత్తి చేయాలని సామాజిక కార్యకర్త, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సల్మాన్ డిమాండ్ చేశారు.
శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ పరిధిలోని గిరిజన ప్రాంతాల్లోప్రజలకు తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్, అన్‌రిజర్వ్డ్ వర్గీకరణ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రజలకుస్పష్టంగావెల్లడించాల్సినబాధ్యతసంబంధితఅధికారులపైఉందన్నారు.అన్‌రిజర్వ్డ్ అంటే గిరిజనులకుఅన్యాయమేనాఅన్‌రిజర్వ్డ్ స్థానం అంటే గిరిజనులు పోటీ చేయకూడదని అర్థం కాదని, అయితే గిరిజన ప్రాంతాల్లో స్థానాల వర్గీకరణ, రిజర్వేషన్లు రాజ్యాంగ నిబంధనలు, వర్తించే చట్టాలు, ఎన్నికల నియమాల ప్రకారం జరిగాయా లేదా అన్నది పారదర్శకంగావెల్లడించాలని సుజాత సల్మాన్ అన్నారు.గిరిజనుల హక్కులు, స్థానిక స్వపరిపాలన,ప్రజాప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాల్లోఎలాంటిసందేహాలకు తావివ్వకూడదని ఆమెస్పష్టంచేశారు.ఆయా స్థానాలకు రిజర్వేషన్లు నిర్ణయించిన విధానం, వర్తించే చట్టపరమైన నిబంధనలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఐదవ షెడ్యూల్ప్రాంతాల్లో గిరిజనులరాజ్యాంగబద్ధమైనహక్కులు, ప్రజాప్రాతినిధ్యం,స్థానికస్వపరిపాలన పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండప్రజాస్వామ్య హక్కుల విషయంలో నిర్లక్ష్యం వద్దని గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం గ్రామస్థాయిలోప్రజాప్రతినిధులు కీలకపాత్రపోషిస్తారని సుజాత సల్మాన్ పేర్కొన్నారు.రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి వంటి సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజల గొంతుకగా నిలిచే ప్రజాప్రాతినిధ్య వ్యవస్థ బలంగా ఉండాలని ఆమె అన్నారు.గిరిజనుల హక్కులు,ప్రజాప్రాతినిధ్యం విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి.17 ఎంపీటీసీ స్థానాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసి, చట్టబద్ధమైన ఎన్నికల ప్రక్రియను స్పష్టంగా ప్రజలకుతెలియజేయాలని గిరిజన ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలగకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సుజాత సల్మాన్ డిమాండ్ చేశారు.

# టిడిపి నేతలను కలిసిన చైర్‌పర్సన్ అభ్యర్థి పిల్లా రమాకుమారి



**యలమంచిలి, సెప్టెంబర్16, మనసులో మాట,**

పట్టణంలో శుక్రవారం రాజకీయ వాతావరణం వేడెక్కింది. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి మాజీ ఎంపీ పప్పల చలపతిరావుతో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బీజేపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పిల్లా రమాకుమారి పేరు ప్రకటించడంతో ఆమె ఈ భేటీ నిర్వహించారు. ఎన్నికల్లో తనకు పూర్తి మద్దతు తెలపాలని, కూటమి భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె టిడిపి నేతలను కోరారు. స్థానిక నేతలు ఆమెకు సానుకూలంగా స్పందిస్తూ ఎన్నికల ప్రచారంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# కొత్తవలస సబ్‌డివిజన్‌లో ఎరువుల విక్రయ విధానం పై శిక్షణ కార్యక్రమం

**శృంగవరపుకోట,కొత్తవలస 16: (మనుసులో మాట )**



కొత్తవలస సబ్‌డివిజన్ పరిధిలోని రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా, ఎరువుల విక్రయ విధానం పై కొత్తవలస ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. కొత్తవలస సబ్‌డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి.భానులత మార్గదర్శకత్వంలో జరిగింది. సబ్‌డివిజన్ పరిధిలోని ప్రైవేట్ ఎరువుల రిటైల్ డీలర్లు, రైతు సేవా కేంద్రాల సహాయకులు మరియు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. FFS విధానం అమలు మరియు దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై వారికి అవగాహన కల్పించారు. పంటల ఎంపిక, సాధారణ ఎరువుల సిఫార్సులు (GFR/CFR) పరిశీలించడం, అవసరమైన ఎరువులు మరియు పరిమాణాన్ని ఎంచుకోవడం, ఎరువుల విక్రేతను ఎంపిక చేసుకోవడం, ఎరువుల బుకింగ్ కోసం QR కోడ్‌ను రూపొందించడం వంటి ప్రక్రియలపై వివరంగా శిక్షణ ఇచ్చారు. విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత, డిజిటల్ విధానం మరియు రైతులకు సౌలభ్యం పెంపొందించడంపై శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా దృష్టి సారించారు. రైతులకు ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాల సహాయకులు మరియు ప్రైవేట్ ఎరువుల డీలర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి శ్రీనాథ శ్రీనివాసరావు 25 వేలువిరాళం అందించారు

**వి మాడుగుల అక్టోబర్ 16 (మనసులో మాట )**



మాడుగుల. మండలంలో ఎంకోడూరు గ్రామంలో శ్రీ మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి మాడుగులకు చెందిన అనకాపల్లి జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం ఆలయ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు 25 వేల రూపాయలు విరాళంగా అందించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణంలో ఉందని విరాళ దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని సంజీవరావు కోరారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాలఅప్పలనాయుడు. అనపగడ్డి శ్రీనివాసరావు. రావాల వెంకట అప్పారావు. మేడిశెట్టి మణికంఠ. రావాల శివ. రావాల సాయి. బత్తుల అరుణ పాల్గొన్నారు.

# ఖాళీలు వేలల్లో.. నోటిఫికేషన్ వందల్లో నా..పోలీస్ శాఖలో 11 వేల పోస్టులు భర్తీ చేయాలి...

- నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వెంటనే ప్రకటించాలి...
- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మొజ్జాడ. యుగంధర్ డిమాండ్...

**(శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మనసులో మాట, )**




ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుత నియామక ప్రక్రియలో కనీసం 11 వేల పోస్టులను చేర్చి నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకాకుళం క్రాంతి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యుగంధర్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ శాఖలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ పరిమిత సంఖ్యలో పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతకు అవకాశం దక్కకుండా పోతుందని అన్నారు. పోలీస్ శాఖలో 20 వేలకుపైగా ఖాళీలు ఉన్నట్లు గతంలో అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఖాళీలకు అనుగుణంగా భారీ స్థాయిలో నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో 11,639 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి కోరినప్పటికీ, ప్రభుత్వం తక్కువ సంఖ్యలో పోస్టులతో నియామక ప్రక్రియ చేపట్టడం సరికాదన్నారు. నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కనీసం 11 వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.గత ఏడు సంవత్సరాలుగా పోలీస్ నియామకాలు సక్రమంగా జరగకపోవడంతో వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి కారణంగా ఉద్యోగ అవకాశాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డిగ్రీలు, పీజీలు చదివిన యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే అన్ని శాఖల్లో ఖాళీలను గుర్తించి, నియామకాలకు స్పష్టమైన కాలపట్టిక ప్రకటించాలని పోలీస్ శాఖలో 11 వేల పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేయాలి.పోలీస్ శాఖలో ఉన్న అన్ని ఖాళీలను దశలవారీగా భర్తీ చేయాలి.పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలి.ప్రతి సంవత్సరం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని అన్నారు . రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ ఎన్నికలలోఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

# ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో ఎక్సైజ్ శాఖ మద్యం పైదాడులు

**పెదబయలు అక్టోబర్16 మనసులో మాట :**



ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో సంయుక్త దాడులు 7,000 లీటర్ల ఎఫ్‌జే వాష్, 310 లీటర్ల ఐడీ మద్యం ధ్వంసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ఒడిశా సరిహద్దు వెంబడి అక్రమ నాటుసారా తయారీ మరియు రవాణాను అణచివేయడానికి 16102026 న ఒడిశా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా, నందపూర్ బ్లాక్ పరిధిలోని గ్రామాలలో భారీ సంయుక్త అంతర్రాష్ట్ర దాడులు నిర్వహించబడ్డాయి.ఈ ఆపరేషన్‌లో రెండు రాష్ట్రాలకు చెందిన ఎక్సైజ్ మరియు పోలీసు శాఖల సిబ్బందితో కూడిన మొత్తం 53 మందితో కూడిన బలగాలు పాల్గొన్నాయి. స్వాధీనం మరియు ధ్వంసం వివరాలు ప్రధానిపుట్టు (వేలంపుట్టు) గ్రామం: 3,600 లీటర్ల బెల్లం ఊట (FJ Wash) మరియు 160 లీటర్ల ఐడీ మద్యం ధ్వంసం చేయబడ్డాయి.* ఒందురుగెడ్డ గ్రామం: 3,400 లీటర్ల బెల్లం ఊట (FJ Wash) మరియు 150 లీటర్ల ఐడీ మద్యం ధ్వంసం చేయబడ్డాయి. మొత్తం స్వాధీనం & ధ్వంసం బెల్లం ఊట (FJ Wash): 7,000 లీటర్లు ఐడీ మద్యం: 310 లీటర్లు ప్రజల ప్రాణాలను రక్షించడానికి మరియు సరిహద్దు ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడటానికి ఇటువంటి దాడులు మునుముందు కూడా కొనసాగుతాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**శ్రీకాకుళం/ఇచ్ఛాపురం, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మనసులో మాట, :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఇచ్ఛాపురం మునిసిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు, బెదిరింపులు, ఓటర్ల ప్రలోభాలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఏమాత్రం సహించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఎన్నికల్లో పాల్గొనాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. అలాగే సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను ప్రచారం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి శ్రీనాథ శ్రీనివాసరావు 25 వేలువిరాళం అందించారు

**వి మాడుగుల అక్టోబర్ 16 (మనసులో మాట )**



మాడుగుల. మండలంలో ఎంకోదూరు గ్రామంలో శ్రీ మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి మాడుగులకు చెందిన అనకాపల్లి జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం ఆలయ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు 25 వేల రూపాయలు విరాళంగా అందించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణంలో ఉందని విరాల దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని సంజీవరావు కోరారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాలఅప్పలనాయుడు. అనపగడ్డి శ్రీనివాసరావు. రావాల వెంకట అప్పారావు. మేడిశెట్టి మణికంఠ. రావాల శివ. రావాల సాయి. బత్తుల అరుణ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి విడుదల

- **ఎంపీడీవో కొంక అప్పారావు విడుదల చేశారు**

**వి మాడుగుల అక్టోబర్ 16 (మనసులో మాట)**



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'ఎన్నికల ప్రవర్తనా నియమావళి-2026'ను శుక్రవారం విడుదల చేసింది. ఈ నియమావళి గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలకు వర్తించనుంది.
కుల, మత ప్రాతిపదికన ఓట్లు అడగడం, ప్రార్థనా మందిరాలను ప్రచారానికి ఉపయోగించడం నిషేధం. ప్రభుత్వ వాహనాలు, అధికార యంత్రాంగాన్ని ఎన్నికల ప్రయోజనాలకు వినియోగించకూడదు. కొత్త పథకాలు, ప్రాజెక్టుల ప్రకటనలు, నిధుల మంజూరుపై ఆంక్షలు ఉంటాయి. పోలింగ్‌కు ముందు నిర్ణీత నిశ్శబ్ద సమయం పాటించడంతోపాటు మద్యం విక్రయాలపై నిబంధనలు అమలు చేయాలి. నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# విజయనగరం వైసీపీ మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి నామినేషన్ దాఖలు

- **కోలాహలంతో నాయకులు, కార్యకర్తలు ర్యాలీ**
- **అభివృద్ధే నా అజెండా.. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి - కోలగట్ల శ్రావణి**
- **జిల్లా వ్యాప్తంగా విజయబావుటా ఎగురవేస్తాం - బెల్లాన చంద్రశేఖర్**

**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**







విజయనగరం వైసీపీ మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఆమె తన తండ్రి, మాజీ డిప్యూటీ స్పీకర్, వైసీపీ సీనియర్ నాయకులు కోలగట్ల వీరభద్రస్వామి, వైసీపీ జిల్లా అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స, ఇతర నాయకులు, కార్యకర్తలతో కోలాహలంగా, ర్యాలీగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ అనంతరం మీడియాతో శ్రావణి మాట్లాడుతూ విజయనగరం పట్టణ అభివృద్దే తన అజెండా యని, మీ బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్పొరేషన్ లో ప్రతీ వార్డులోనూ వైసీపీ అభ్యర్థులను, కార్పొరేషన్ లో వైసీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ విజయనగరం మేయర్ తో పాటు జిల్లాలో ఉన్న అన్ని కార్పొరేషన్లు, నగర పంచాయతీలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ బావుట ఎగుర వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోటీలో ఉన్న కార్పొరేటర్లు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గెలుపోటములపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ**

విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కోలగట్ల శ్రావణి మేయర్ అభ్యర్థిగా రంగంలోకి దిగడంతో ఆమె గెలుపోటముల ఫలితంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. స్థానిక రాజకీయ సమీకరణాలు, ఆమెకున్న బలాలు మరియు సవాళ్ల ఆధారంగా ఫలితం ఎలా ఉండవచ్చనే అంచనాలు తండోపతండాలుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆమె తండ్రి కోలగట్ల వీరభద్రస్వామి విజయనగరం నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కావడంతో ఆయనకున్న బలమైన క్యాడర్, రాజకీయ వ్యూహాలు శ్రావణికి ప్రధాన బలం కానున్నాయి. శ్రావణి గతంలో విజయనగరం కార్పొరేషన్‌కు డిప్యూటీ మేయర్‌గా పనిచేసి నగర సమస్యలపై అవగాహన కలిగి ఉండటం ఆమెకు కలిసివచ్చే అంశంగా కనిపిస్తోంది. వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఆమెకు పార్టీలో మంచి గుర్తింపు ఉండటం, అలాగే పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ వంటి వారి వ్యూహాలు కూడా ఆమెకు అండగా నిలవనుండటం ప్లస్ పాయింట్స్ కానున్నాయి. కూటమి లేదా ప్రత్యర్థి పార్టీల నుండి ఆమెకు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉన్నప్పటికీ, తమదైన శైలిలో కోలగట్ల ముందుకు పోయే అవకాశం ఉంది. కోలగట్ల శ్రావణికి విజయనగరం కార్పొరేషన్ లో ఉన్న వ్యక్తిగత ఇమేజ్, తండ్రి బలం మరియు డిప్యూటీ మేయర్‌గా చేసిన అనుభవం విజయావకాశాలను పెంచేందుకు దోహదపడతాయి. ప్రత్యర్థి ఎవరనేది తేలేంతవరకు ఒక నిర్దిష్ట నిర్ణయానికి రాలేం

# అనకాపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా కూటమి అభ్యర్థిగా చొక్కాకుల లక్ష్మీకి అవకాశం

- **నామినేషన్ కు ముహూర్తంలో చొక్కాకుల కుటుంబం**

**సబ్బవరం, అక్టోబర్,16, మనసులో మాట:**



అనకాపల్లి జిల్లా పరిషత్ అధ్యక్ష పదవి కి కూటమి పార్టీల సర్దుబాటులో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చొక్కాకుల వెంకటరావు సతీమణి, చొక్కాకుల లక్ష్మీ పేరు ఖరారైందని విశ్వశనీయ వర్గాల సమాచారం. దీంతో బిజెపి పార్టీ తరపున సబ్బవరం మండల జడ్పిటిసి అభ్యర్థిగా చొక్కాకుల లక్ష్మీ నామినేషన్ చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రోజు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ డిల్లీ నుంచి ఫ్లైట్ లో విశాఖకు వస్తున్న సందర్భంలో బిజెపి పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జి చొక్కాకుల వెంకటరావు స్వయంగా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు వెళ్లి ఎంపి సిఎం రమేష్ ను రిసీవ్ చేసుకున్నారు.
ఆయన తో పాటు అనకాపల్లి చేరుకున్న చొక్కాకుల అక్కడ జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొని తిరిగి సాయంత్రానికి స్వంత గ్రామం రావులమ్మ పాలెం చేరుకున్నారు. అక్కడ మండలం లో కూటమి నేతల తో సంప్రదింపులు జరిపాక చొక్కాకుల లక్ష్మీ నామినేషన్ ముహూర్తం ఖరారు చేస్తారని తెలుస్తోంది.

# "ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై న్యాయ అవగాహన కార్యక్రమం"

**గరివిడి, అక్టోబర్ 16:(మనసులో మాట)**



వాహనదారులు, సాధారణ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డా. శ్రీ ఎ. కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా గరివిడి గ్రామంలోని బంగారమ్మ కాలనీలో వాహనదారులు, సాధారణ ప్రజల కోసం నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా డా. శ్రీ ఎ. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు.
విజయనగరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలను కలిగి ఉండాలని వివరించారు.
గరివిడి ఎస్ఐ బి లోకేశ్వరరావు మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు, ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ రహదారి భద్రతకు సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, మోటారు వాహనాల చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు.
"ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం - ప్రమాదాలను నివారిద్దాం - ప్రాణాలను కాపాడుకుందాం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్కలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## చదువుల తల్లిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ! ఉచితంగా విద్యాసామగ్రి పంపిణీ

- చినదొడ్డిగల్లు సంత మార్కెట్‌లో సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు
- సామూహిక సరస్వతీ పూజలో పాల్గొన్న విద్యార్థులు..

**నక్కపల్లి, అక్టోబరు 16 (మనసులో మాట):**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలోని పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా చినదొడ్డిగల్లు గ్రామ సంత మార్కెట్‌లో కొలువుదీరిన దుర్గాదేవి శుక్రవారం చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. చినదొడ్డిగల్లు సంత మార్కె



ట్‌లో లోకల్ బాయ్స్ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామ పురోహితుడు ఈరంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు సామూహికంగా సరస్వతీ దేవి పూజలో పాల్గొన్నారు. చదువుల తల్లి సరస్వతీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజించి, విద్యాభివృద్ధి కోసం ప్రార్థించారు. సామూహిక సరస్వతీ పూజలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఉపాధ్యాయుడు జె. లక్ష్మీనారాయణ, ఆయన సతీమణి రజితాదేవి దంపతులు విద్యార్థులకు ఉపయోగపడేలా విద్యాసామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, రజితాదేవి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు అప్పారావు, వరలక్ష్మి, శారదాదేవి, నరేష్, విజయ్, చరిస్, భవజ్ఞ, అలుబోయిన అప్పలరాజు, చందక శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీను, భవాని, షేక్ మదీనా, రాము (పండు), పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్లోని ప్రభుత్వ సబ్సిడీ బియ్యం కౌంటర్ ను తనిఖీ చేసిన డిఎస్ఒ

**విశాఖ ఎంవీపి కాలని, మనసులో మాట, అక్టోబర్ 16.**

నగరంలోని ఎంవిపి కాలని రైతు బజార్లో నెలకొల్పిన ప్రభుత్వ సబ్సిడీ బియ్యం కౌంటర్ ను విశాఖ జిల్లా డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్ భాస్కర రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్సిడీ రైస్ క్వాలిటీ ఎలా ఉంది అని



వినియోగ దారులని అడిగి తెలుసుకున్నారు. వినియోగ దారులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా రైస్ నిరంతరాయంగా సప్లై చేయాలనీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరహాలు, సహాయకుడు కనక రాజు, రైస్ కౌంటర్ మురళి, రైతులు, వినియోగ దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రజాసంఘాల పోరాట ఫలితంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ పునర్ ప్రారంభం

- పెదబయలు జిపి సీఎం సొసైటీ ద్వారానే భారత్ గ్యాస్ కొనసాగించేందుకు చర్యలు
- అధికారులకు అభినందనలు తెలియజేసిన ఆదివాసి గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బొండా సన్నిబాబు....

**పెదబయలు అక్టోబర్ 16 మనసులో మాట :**

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో జిపి సీఎం సొసైటీ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలు నుండి భారత్ గ్యాస్ వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు, ఇటీవల జిపి సీఎం సొసైటీ ఆధ్వర్యంలో సరపర చేసే భారత గ్యాస్ సొసైటీని, ప్రభుత్వం మధ్యంతరంగా ప్రైవేట్ వ్యక్తులైన శ్రీ లక్ష్మి నిత్య గ్యాస్ ఏజెన్సీ ఎస్ కోట, వారికి ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులు, గ్యాస్ ఏజెన్సీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిన విషయం అందరికీ తెలిసిందే, ఈ విషయంపై వెంటనే ప్రజా సంఘ నాయకులు స్పందించి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచన వెంటనే, విరమించి, ప్రభుత్వం జిపి సీఎం సొసైటీ పెదబయలు ఆధ్వర్యంలో గ్యాస్ ఏజెన్సీ కొనసాగించాలని ఆదివాసి ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన ఫలితంగా అధికారులు వెంటనే స్పందించి జిపి సీఎం సొసైటీ ఆధ్వర్యంలో భారత గ్యాస్ ఏజెన్సీని కొనసాగిస్తున్నట్లు తేదీ 16/10/2026







ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ మండలంలో గల 8,452 మంది భారత్ గ్యాస్ వినియోగ లబ్ధిదారులు ఉన్నారని, అదే కాకుండా మండలంలో 15 ఆశ్రమ పాఠశాల లు అలానే కళాశాలలో గల హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులు, వినియోగదారులు గ్యాస్ వినియోగానికి అవసరాల నిమిత్తం పెదబయలు గ్యాస్ గోడౌన్ నుండే సరఫరా జరుగుతుంది, ప్రభుత్వం హాస్టల్స్ లలో గ్యాస్ లేకపోతే విద్యార్థిని, విద్యార్థులు,ఆకలి బాధలు, పట్టించుకునే పరిస్థితి ఏ నాధుడు లేదు ఇటువంటి పరిస్థితుల్లో మద్యంతరంగా ప్రభుత్వం పెదబయలు జిపి సీఎం సొసైటీ గ్యాస్ ఏజెన్సీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి మూసివేయడం ఎంతవరకు సమంజసం, దీనితో వినియోగ దారులు విద్యార్థిని, విద్యార్థుల తరపున ఆదివాసి ప్రజా సంఘ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది.

ప్రజా సంఘాల ఆందోళనకు అధికారులు దిగివచ్చి అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పూజ అలానే జిసిసి ఎండి పాడేరు వారు స్పందించి అధికారులకు రాయబారం పంపించడంతో 5/10/2026 సోమవారం పెదబయలు జిపి సీఎం సొసైటీ మేనేజర్ ఆఫీస్ వద్ద జిసిసి డివిజనల్ మేనేజర్, పాడేరు. పెదబయలు ఎమ్మార్వో స్థానిక జి సిసి మేనేజర్ ఆదివాసి ప్రజా సంఘ నాయకుల మధ్య చర్చలు జరిగింది. ప్రజా సంఘాల పెట్టిన డిమాండ్లకు అధికారులు దిగివచ్చి వారం రోజుల్లో ఎద యధావిధిగా జిపి సీఎం సొసైటీ ద్వారా భారత్ గ్యాస్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడంతో అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గ్యాస్ సరపరకు చర్యలు చేపట్టినందుకు అధికారులకు గిరిజన ప్రజా సంఘ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఇది గ్యాస్ వినియోగదారుల విజయమని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బొండా సన్నిబాబు, మండల అధ్యక్ష కార్యదర్శులు జె .సునీల్ కుమార్ బొండా గంగాధరం, చండా రామారావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.:

## అన్‌రిజర్వ్‌డ్‌పై గిరిజన సంఘాల్లో ఆందోళన

- హుకుంపేటలో ఎన్నికల బరిలోకి దిగేందుకు గిరిజన నేతల సన్నాహాలు
- షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్యంపై చర్చ

**హుకుంపేట అక్టోబర్ 16 మనసులో మాట**

హుకుంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అన్‌రిజర్వ్‌డ్ స్థానం కేటాయింపుపై గిరిజన సంఘాలు, ప్రజాసంఘాల నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఐదో షెడ్యూల్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో అన్‌రిజర్వ్‌డ్ కేటాయింపు రావడంపై పలువురు గిరిజన నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో హుకుంపేట మండలంలో గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో పలువురు గిరిజన నేతలు ఎన్నికల బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజన అభ్యర్థులను బరిలో నిలిపే అంశంపైనా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అన్‌రిజర్వ్‌డ్ స్థానాన్ని అవకాశంగా తీసుకొని గిరిజనేతరులు కూడా హుకుంపేట మండలంలో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది. దీనిపై గిరిజన సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల స్వపరిపాలన, రాజకీయ ప్రాతినిధ్యం, రాజ్యాంగబద్ధమైన హక్కులకు ప్రాధాన్యత ఉండాలని వారు కోరుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో స్థానిక సంస్థల ప్రాతినిధ్యంలో గిరిజనుల ప్రాధాన్యత తగ్గితే భవిష్యత్తులో వారి హక్కులు, స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నాతవరం మండలం వెదురుపల్లిలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

- అమ్మవారి ఆశీస్సుల కోసం మొక్కులు చెల్లించిన వెదురుపల్లి మహిళలు

**నాతవరం అక్టోబర్ 16 ( మనసులో మాట**



నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ రేగట్లమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఈరోజు శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆలయ అర్చకులు అమ్మవారిని పూలతో, సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మహిళల గోవింద నామస్మరణల మధ్య కుంకుమార్చన కన్నుల పండుగగా సాగింది. ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో వెదురుపల్లి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మవారికి కుంకుమ, పసుపు, పూలతో పూజలు చేసి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. నవరాత్రుల సందర్భంగా రేగట్లమ్మ ఆలయం మొత్తం భక్తిమయ వాతావరణంతో నిండిపోయింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## స్థానిక ఎన్నికల నేపథ్యంలో 232 మందిని బైండ్ ఓవర్

- తాసిల్దార్ అంబేద్కర్

**రావికమతం అక్టోబర్ 15 (మనసులో మాట)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అల్లర్లకు, దారి తీసే విధంగా ప్రవర్తించే అవకాశమున్న 232 మందిని బైండ్ ఓవర్ చేసామని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. మండలంలో వివిధ గ్రామాల్లో మూడు వర్గాలకు చెందిన 232 మంది వివాదాలు సృష్టించే అవకాశం ఉందని రావికమతం కొత్తకోట ఎస్సైలు నివేదిక ఇచ్చారన్నారు. ఈ మేరకు ముందస్తు జాగ్రత్త చర్యగా ఎటువంటి అల్లర్లకు తావులేని వాతావరణంలో ఎన్నికలు పూర్తి అయ్యేందుకు వీరిని బైండ్ ఓవర్ చేసామన్నారు..



మనసులో మాట
KANCHARLA

# అంతుపట్టని "రాజ"కోట రాహస్యం

- అశోక్ బంగ్లా సాక్షిగా బయటపడ్డ టిడిపి, జనసేన విభేదాలు
- అడిగిన సీట్లు కేటాయించకపోవడంతో జనసేన నేతల సమావేశం బహిష్కరణ
- కన్నీటి పర్యంతరమైన పాలవలస యశస్వి
- ఎక్కడ తేల్చుకోవాలో అక్కడే తేల్చుకుంటామంటూ హెచ్చరించిన యశస్వి
- టీడీపీ మేయర్ అభ్యర్థిగా అవనాపు భార్గవి?





**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

విజయనగరం రాజకోట రాహస్యం అంతు బట్టడం లేదు. అశోక్ బంగ్లా సాక్షిగా టిడిపి, జనసేన మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. అడిగిన సీట్లు కేటాయించేందుకు నిరాకరించడంతో జనసేన పార్టీ జిల్లా సమన్వయకర్త, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి కూటమి సమావేశాన్ని అర్థాంతరంగా బహిష్కరించి, కన్నీటిపర్యంతమయ్యారు. ఆమెతోపాటు జనసేన నాయకులు కూడా సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. మేయర్ అభ్యర్థి, కార్పొరేటర్ సీట్లు కూటమి పార్టీలకు పంపకాల విషయమై అశోక్ బంగ్లాలో శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు అంతర్గత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి చింతకాయల విజయ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, తాజా మాజీ జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు. సీట్లు కేటాయింపు విషయమై అత్యంత కీలకమైన ఈ సమావేశంలో జనసేన నాయకుల అభిప్రాయాలను, విన్నపాలను టిడిపి నేతలు ఏమాత్రం పట్టించుకోలేదని తెలిసింది. జనసేన నాయకులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తొలుత జనసేన నాయకులు అవనాపు విక్రమ్, గురాన అయ్యలు తీవ్ర అసంతృప్తితో సమావేశం నుంచి బయటకు వచ్చారు. అనంతరం పాలవలస యశస్విని కన్నీటి పర్యంతమవుతూ బయటకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ 'టిడిపి కూటమి ధర్మం పాటించలేదని, విజయనగరం కార్పొరేటర్ల సీట్లు కేటాయింపు విషయంలో తమకు తగిన గౌరవం, ప్రాతినిధ్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనికిమాలిన సీట్లు తమకు ఇస్తామంటున్నారని కంటతడిపెట్టారు. జనసేన నాయకులంతా ఒకే మాటపై ఉన్నప్పటికీ తమ అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని, ఈ విషయం ఎక్కడ తేల్చుకోవాలో అక్కడే తేల్చుకుంటామని స్థానిక టిడిపి నాయకులను పరోక్షంగా హెచ్చరించారు. పోనీ, ఎన్ని సీట్లు అడిగారు? అన్న విలేకర్ల ప్రశ్నకు ఆమె సమాధానం ఇస్తూ 'అడిగిన సీట్లకే దిక్కులేకుండా పోయింది' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంలో ఎన్నికల వేళ ఈ రెండు పార్టీల మధ్య సమన్వయం లేదన్న విషయం స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తు ధర్మం కొనసాగుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## పరిషత్ ఎన్నికలకు ఈ నెల 21 నుండి నామినేషన్ల స్వీకరణ



**(మొదటి పేజీ తరువాయి)**

రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన లాజిస్టిక్స్, రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలని నోడల్ అధికారులను పిలుపునిచ్చారు. ప్రతి సెగ్మెంట్‌కు అవసరమైన మానవ వనరులను కేటాయించి, వారి విధులపై స్పష్టమైన సమన్వయం వహించాలని తెలిపారు. రోజువారీ ఎన్నికల సన్నద్ధత, చెక్‌లిస్ట్‌ల వివరాలను ఉన్నతాధికారులకు క్రమం తప్పకుండా నివేదించాలని, కంట్రోల్ రూమ్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ క్షేత్రస్థాయి విధులను నిరంతరం పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్రామన్, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఇతర జిల్లా స్థాయి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ–ఒడిశా సరిహద్దులో భారీ సంయుక్త దాడులు

- 7 వేల లీటర్ల బెల్లం ఊట, 310 లీటర్ల నాటుసారా ధ్వంసం
- 53 మంది అధికారులు, సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు



**పాడేరు రూరల్ అక్టోబర్ 16 మనసులో మాట**

ఆంధ్రప్రదేశ్-ఒడిశా అంతర్రాష్ట్ర సరిహద్దులో అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణాను అరికట్టేందుకు ఇరు రాష్ట్రాల ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు శుక్రవారం భారీ సంయుక్త దాడులు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా నందపూర్ బ్లాక్ పరిధిలోని పలు గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఇరు రాష్ట్రాలకు చెందిన మొత్తం 53 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రధానిపుట్టు (వేలంపుట్టు) గ్రామంలో సుమారు 3,600 లీటర్ల బెల్లం ఊట, 160 లీటర్ల నాటుసారాను గుర్తించి ధ్వంసం చేశారు. ఒందురుగెడ్డ గ్రామంలో మరో 3,400 లీటర్ల బెల్లం ఊట, 150 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. మొత్తంగా 7 వేల లీటర్ల బెల్లం ఊట, 310 లీటర్ల అక్రమ మద్యాన్ని ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా తయారు చేసే మద్యం ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారే అవకాశం ఉన్నందున సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఒడిశా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సుధార్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు కేరిట్, పాడువా పోలీసు అధికారి గోపాల్ కృష్ణ అలావా, ఇన్‌స్పెక్టర్లు టీవీవీఎస్ఎన్ ఆచారి, జగదీశ్, తేజ్, నమ్రత, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, గణేష్‌తో పాటు ఇరు రాష్ట్రాల ఎక్సైజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారుల దృష్టి!

- స్థానిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు
- మౌలిక వసతులపై ఆరా.. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు



**నక్కపల్లి, అక్టోబరు 16 (మనసులో మాట):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ చిన్నికృష్ణ, ఎంపీడీఓ చలపతిరావు, సీఐ జె. మురళీలు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. మండల కేంద్రం నక్కపల్లి, రాజయ్యపేట, చిన్నతీనార్ల, పెద్దతీనార్ల తదితర గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ముఖ్యంగా ప్రహరీగోడ, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలతోపాటు ఇతర వసతులపై ఆరా తీశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల పరిస్థితులను క్షేత్రస్థాయిలో అంచనా వేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టడంపై దృష్టిసారించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంతో పాటు ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయడమే లక్ష్యంగా అధికారుల పరిశీలన కొనసాగింది.

## ఎంపీటీసీ టికెట్ల తారుమారుపై టీడీపీ, వైసీపీ ఆశావహుల్లో అసంతృప్తి

- రిజర్వేషన్లతో మారిన రాజకీయ సమీకరణాలు
- టికెట్ల కోసం మండల కేంద్రంలో ఆశావహుల పడిగాపులు

**హుకుంపేట అక్టోబర్ 16 మనసులో మాట**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుకుంపేట మండలంలో టీడీపీ, వైసీపీ పార్టీల్లో ఎంపీటీసీ టికెట్ల వ్యవహారం ఆశావహులను ఉత్కంఠకు గురిచేస్తోంది. గత ఒకటి, రెండు నెలలుగా తమకే టికెట్ ఖరారవుతుందన్న నమ్మకంతో గ్రామాల్లో పర్యటిస్తూ మద్దతు కూడగట్టుకున్న పలువురు నేతలకు తాజా రిజర్వేషన్ల కేటాయింపుతో రాజకీయ సమీకరణాలు మారినట్లు తెలుస్తోంది.
కొన్ని స్థానాలు మహిళలకు కేటాయించడంతో అప్పటివరకు పోటీకి సిద్ధమైన నేతలు తమ కుటుంబ సభ్యులు లేదా తమ మద్దతుదారులను బరిలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీనికి కొందరు అంగీకరిస్తుండగా, మరి కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అభ్యర్థుల ఎంపికపై ఆయా పార్టీల్లో చర్చలు కొనసాగుతున్నాయి. టికెట్ తమకే వస్తుందని ఆశించిన పలువురు నేతలు మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నేతల చుట్టూ తిరుగుతూ తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
మరోవైపు చాలా కాలంగా పార్టీల కోసం పనిచేస్తూ, ఎన్నికల్లో అవకాశం వస్తుందని ఆశించిన కార్యకర్తలకు టికెట్లు దక్కపోవచ్చనే సంకేతాలు నిరాశకు గురిచేస్తున్నాయి. కొత్త సమీకరణాల నేపథ్యంలో చివరి నిమిషంలో అభ్యర్థుల మార్పులు చోటుచేసుకుంటే అసంతృప్తి మరింత పెరిగే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.
ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యే వరకు టీడీపీ, వైసీపీ శ్రేణుల్లో టికెట్ల ఉత్కంఠ కొనసాగనున్నట్లు కనిపిస్తోంది.

## వెదురుపల్లిలో అధ్వానంగా రక్షిత మంచినీటి పథకం పట్టించుకోని అధికారులు

**నాతవరం, అక్టోబర్16( మనసులో మాట**







నాతవరం మండలం వెదురుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన రక్షిత నీటి సరఫరా పథకం (పది వేల లీటర్ల సామర్థ్యం) నేడు పూర్తిగా నిర్వహణ లేక శిథిలావస్థకు చేరింది.
రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా పథకం కింద కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ నీటి తొట్టె చుట్టూ మోకాలు లోతు పిచ్చి మొక్కలు, పాములు తిరిగే పరిస్థితి నెలకొంది. నీటి యంత్రాల గది తలుపులు తుప్పు పట్టి, భవనం పై పాచి పట్టి, చుట్టూ గడ్డి పెరిగి పాడుబడ్డ ఇల్లులా దర్శనమిస్తోంది.

**గ్రామస్తుల ఆవేదన:**

"ఎన్నిసార్లు సర్పంచ్ కి, పంచాయతీ కార్యదర్శికి, గ్రామీణ నీటి సరఫరా అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నీటి తొట్టె శుభ్రం చేయకపోవడంతో నీరు కలుషితమై తాగడానికి పనికిరాకుండా పోతోంది. దోమల బెడద పెరిగి రోగాల బారిన పడుతున్నాం" అని గ్రామస్తులు వాపోతున్నారు.
తక్షణమే మండల అధికారులు, గ్రామీణ నీటి సరఫరా ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, మండల అభివృద్ధి అధికారి స్పందించి నీటి తొట్టెను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలు తొలగించి, నీటి యంత్రాల గదికి మరమ్మత్తులు చేసి గ్రామస్తుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA

# ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి

- ఎన్నికల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి
- నామినేషన్ల నుంచి కౌంటింగ్ అనంతరం వరకు పటిష్ట బందోబస్తు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా – ట్రబుల్ మ్యాంగర్స్‌పై బైండోవర్ చర్యలు
- పల్లె నిద్ర, గ్రామసభల ద్వారా ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించాలి
- ప్రతిరోజూ కార్డాన్ సెర్చ్‌లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం చేయాలి
- చెక్‌పోస్టుల వద్ద 24/7 అప్రమత్తత తప్పనిసరి
- ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం



**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మనసులో మాట, :**

జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్నికల సన్నద్ధతపై పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి, ఎన్నికల భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా, ముందస్తు నివారణ చర్యలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

నామినేషన్ల నుంచి కౌంటింగ్ అనంతరం వరకు పటిష్ట బందోబస్తు.ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నుంచి పోలింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ అనంతరం వరకు ప్రతి దశకు ముందస్తు ప్రణాళికతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన బలగాలను కేటాయించాలని, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా. గతంలో ఎన్నికల సమయంలో ఘర్షణలు జరిగిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టాలని, ఎన్నికలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రతిరోజూ కార్డాన్ సెర్చ్‌లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం చేయాలి.జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ కార్డాన్ సెర్చ్‌లు నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచాలని సూచించారు. అక్రమ మద్యం, నగదు, ఓటర్లను ప్రభావితం చేసే ప్రలోభాల నియంత్రణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మరం చేసి, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చెక్‌పోస్టుల వద్ద 24/7 అప్రమత్తత తప్పనిసరి.జిల్లా సరిహద్దులు, ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన 11 చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది 24/7 అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. వాహన తనిఖీలు నిరంతరం చేపడుతూ అక్రమ నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించాలని తెలిపారు. పల్లె నిద్ర, గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి.పల్లె నిద్ర కార్యక్రమాలు, గ్రామసభల ద్వారా ప్రజలకు ఎన్నికల మార్గదర్శకాలు, ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రలోభాలకు లోనుకాకుండా, బెదిరింపులకు భయపడకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించాలని తెలిపారు.

**ట్రబుల్ మ్యాంగర్స్‌పై బైండోవర్ చర్యలు**

ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఉన్నతాధికారుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## గొల్లపేటలో వైభవంగా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహణ

**కోటవురట్ల అక్టోబర్ 16 (మనసులో మాట):**

కోటవురట్ల శివారు గొల్లపేటలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దసరా వేడుకల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



గ్రామంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వేడుకల్లో భాగంగా రానున్న రోజుల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈనెల 18న అమ్మవారి సారె ఊరేగింపు నిర్వహించనుండగా, 19న అన్న సమారాధన ఏర్పాటు చేశారు. మంగళవారం దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమంతో ఉత్సవాలను ముగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని యాదవ సంక్షేమ సంఘం సభ్యులు కోరారు.

## ఎస్. రాయవరం మండలంలో 28 గ్రామపంచాయతీ లకు రిజర్వేషన్ ఖరారు

**ఎస్. రాయవరం, అక్టోబర్ 16, (మనసులో మాట):**

ఎస్. రాయవరం మండలంలోని 28 గ్రామపంచాయతీల సర్పంచ్ పదవులుకు అధికారులు రిజర్వేషన్ ఖరారుచేసారు. భీమవరం, లింగరాజుపాలెం, పంచాయితీలు ఎస్ సి జెనరల్ కురిజర్వుకాగా సర్వసిద్ధి ఎస్ సి మహిళలకు కేటాయించారు.దార్లపూడి, కర్రివానిపాలెం, పెద్దగుమ్ములూరు, రామయ్యపట్నం బిసి జనరల్ కు కేటాయించగా, వెంకటాపురం, వేమగిరి, ఉప్పరాపల్లి, ధర్మవరం అగ్రహారం పంచాయితీలు బిసి మహిళలకు రిజర్వు చేసారు.గురాజుపేట, జెవిపాలెం, కోరుప్రోలు, గెడ్డపాలెం, పెనుగొల్లు, పెట్టుగోళ్ళపల్లి, రేవుపోలవరం జనరల్ కు కేటాయించగా, చిన్నగుమ్ములూరు, గుడివాడ, కొత్త రేవుపోలవరం, పెద్ద ఉప్పలం, సైతారుపేట, వాకపాడు జనరల్ మహిళలుకు కేటాయించారు. మారిన రిజర్వేషన్ల కు అనుగుణంగా ఆశావహులు తమప్రయత్నాలు ప్రారంభించారు.




## ట్రైక్వాండో విజేతలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు



**టెక్కలి,అక్టోబరు 16 (మనసులో మాట):**

అనంతపురం జిల్లా, తాడిపత్రిలో ఈనెల 12 నుంచి 14వ తేదీవరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ట్రైక్వాండ్ పోటీల్లో పతకాలు సాధించి,టెక్కలి ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం క్రీడాకారులు జాతీయ స్థాయిల పోటీలకు అర్హత సాధించారు. క్రీడాకారులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడ లోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులు శుక్రవారం మంత్రికి మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి ఆంధ్రప్రదేశ్ కి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని పోటీలకు తీర్చిదిద్దుతున్న కోచ్ నర్సిపురం శేఖర్ కి ప్రత్యేకంగా అభినందించారు.

## పెదబయలు లో స్థానిక ఎన్నికలపై అవగాహన సమావేశం

**పెదబయలు అక్టోబర్ 16 మనసులో మాట :**



పెదబయలు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, పెదబయలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు అయిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎస్ డి. శ్యాంసుందర్, తహసీల్దార్ డి. లక్ష్మయ్య, ఎస్సై టి. వెంకటేష్ తో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా నామినేషన్ల దాఖలు ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన నియమ నిబంధనలు, పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. అలాగే ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పోలింగ్ తేదీ, ఓట్ల లెక్కింపు తేదీ మరియు ఫలితాల ప్రకటనకు సంబంధించిన వివరాలను వివరించారు. ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ అవగాహన సదస్సు ద్వారా పెదబయలు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్, కార్యాలయంలో పెదబయలు మండలో ని అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గుర్ల మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారిగాకె ఆశయ్య నియమకం

**గుర్ల అక్టోబర్ 16(మనుసులో మాట )**



మండల పరిధిలో గల జడ్పీటీసీ మరియు 18 ఎంపీటీసీ లకు జరుగు ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి గా నియమితులైన కె. ఆశయ్య ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అందరు పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి మరియు ఎన్నికల సందర్భంగా తీసుకొనవలసిన చర్యలు గురించి చర్చించి తగు సూచనలు జారీచేసియున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి రవి కుమార్, తాసిల్దార్ ఆదిలక్ష్మి, ఎస్సై పి నారాయణ రావు డిప్యూటీ ఎంపీడీవో, ఏవో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లాలో అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి

- ఎన్నికల కోడ్ ముగిసే వరకు పీజీఆర్ఎస్ నిర్వహించబడదు
- జిల్లా కలక్టరు ఎస్. రాంసుందరరెడ్డి



**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

విజయనగరం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, జిల్లాలోని ప్రభుత్వ శాఖలు నిబంధనలను తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందరరెడ్డి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక డైలి గ్రివెన్సు కార్యక్రమం, మున్సిపల్ ఎన్నికలు, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున, 14.10.2026 నుంచి 03.12.2026 వరకు అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు కలక్టరు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, డైలీ గ్రీవెన్సు కార్యక్రమం నిర్వహించబడవని ప్రజలకు తెలియజేసారు. మరియు కార్యాలయపు పనివేళల్లో వచ్చే అర్జిదారులు హెల్ప్ డెస్క్ తపాల్స్ సెక్షనులో దరఖాస్తులు ఇవ్వవచ్చును.

## కొత్తమ్మ తల్లి ఉత్సవాల ఆదాయం 27 లక్షల 9వేల 639 రూపాయలు

- గత ఏడాది కంటే ఐదు లక్షల ఒక వెయ్యి 158 రూపాయలు అదనం



**టెక్కలి, అక్టోబర్ 16 (మనసులో మాట) :**

ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కోటబొమ్మాలి శ్రీ కొత్తమ్మ తల్లి మూడు రోజుల జాతర ఉత్సవాల ఆదాయం 27 లక్షల 09, 639 రూపాయలు లభించినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన హుండీలను దేవాదాయశాఖ అధికారులు, గ్రామ పెద్దలు సమక్షంలో తెరిచి లెక్కించారు. ఈ ఆదాయం హుండీల ద్వారా 14 లక్షల 338 రూపాయలు, దర్శన టికెట్ల ద్వారా 6 లక్షల 66,800 రూపాయలు, విరాళాల ద్వారా 5.001 రూపాయి, పులిహోర ప్రసాదం ద్వారా 1,49,130 రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా 4.85.400 రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది 5,01,158 రూపాయలు అదనంగా పెరిగిందని ఆయన వివరించారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలో శ్రీకాకుళం దేవాదాయశాఖ ఏ.సి బి.ఆర్. వి. వి. ప్రసాద్ పట్నాయక్, రాయవలస దేవాలయ ఈ.వో. గురునాధరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, గ్రామ పెద్దలు బోయిన రమేష్, ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రేవుపోలవరం లో నేడు శ్రీకనకదుర్గ ఆలయ ప్రారంభోత్సవం





**ఎస్. రాయవరం, అక్టోబర్ 16, (మనసులో మాట):**

ఎస్ రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవంతో పాటు అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో క్షీరాధివాసం,పుష్పాధివాసం శయ్యాధివాసలు అర్చకులు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భవానిభక్తులుపాటు స్థానికులు పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టానంతరం పూర్ణాహుతి కార్యక్రమం తోపాటు అన్నసమారాధన నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాలే ఆయుధాలుగా , గెలుపే లక్ష్యంగా విజయం సాధిద్దాం...





**పార్వతీపురం జిల్లా ప్రతి నిధి, అక్టోబర్ 16 మనసులో మాట :**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ఆయుధాలుగా గెలుపే లక్ష్యంగా పనిచేసే వంద శాతం విజయం సాధించేలా మున్సిపల్ ఎన్నికలలో కృషి చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం పార్వతీపురం టౌన్ , శుభమస్తు కళ్యాణ మండపంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెంన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపాలిటీ 36 వార్డులు మరియు 3 మండలాలు నాయకులు,కార్యకర్తలు సమావేశంలో ముందుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గానికి 583 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి 152 కోట్ల నిధులు మంజూరు తో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలని కార్యకర్తలను కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి అచ్చెంనాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు తో పాటుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు అవమానాలకు సరైన సమాధానంగా గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని 11 స్థానాలకే పరిమితం చేసి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్పొరేషన్ మున్సిపాలిటీ నగర పంచాయతీ జిల్లా పరిషత్తు పంచాయతీ ఎన్నికలతో వైసీపీ ఉనికి రాష్ట్రంలో లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ దాడి రత్నాకర్ రావు నియోజకవర్గ పరిశీలకులు కోరాడ రాజబాబు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి.. పార్టీల ప్రతినిధులకు అధికారుల సూచన

- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎంపీడీఓ రమాదేవి వివరణ



**హుకుంపేట, అక్టోబర్ 16 మనసులో మాట**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని హుకుంపేట ఎంపీడీఓ రమాదేవి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, వివిధ దశల్లో అనుసరించాల్సిన విధివిధానాలతో పాటు ప్రవర్తనా నియమావళిపై ఆమె వివరించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుసరించాల్సిన నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని రమాదేవి పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, ఏవో సన్యాసిరావు, కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో వైకాపాకు షాక్.. తెదేపాలోకి 250 కుటుంబాలు చేరికలు



**అనంతపురం అక్టోబర్ 16 (మనసులో మాట)**

అనంతపురం నగరంలో వైకాపా నుంచి తెదేపాలోకి చేరికలు కొనసాగుతున్నాయి. వైసీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు లక్ష్మీరెడ్డితోపాటు 250 కుటుంబాలు తెదేపాలో చేరాయి. అర్బన్ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన, అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై మళ్లీ తెదేపాలో చేరానని లక్ష్మీరెడ్డి తెలిపారు. గతంలో వైకాపా నాయకులు కొన్ని సమస్యలు సృష్టించడంతో పార్టీని వీడాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. తెదేపా ఆధ్వర్యంలో ప్రజాసేవ చేయడానికి మరోసారి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పార్టీకి విధేయుడుగా ఉండి, ప్రజలకు సేవ చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పాలన, అభివృద్ధి, సంక్షేమం చూసి కొంతమంది వైకాపా నుంచి తెదేపాలో చేరడం సంతోషంగా ఉందన్నారు. అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు.. అభివృద్ధి సంక్షేమాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికి వైకాపా దాడులకు పాల్పడుతోందన్నారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## విజయనగరం టీడీపీ మేయర్ అభ్యర్థిగా అవనాపు భార్గవి......

- పేరు ఖరారు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

రాష్ట్రంలో అత్యంత కీలకంగా మారిన విజయనగరం టీడీపీ మేయర్ అభ్యర్థిగా అవనాపు భార్గవిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా ప్రకటించారు. టీడీపీ లీడర్ అవనాపు విజయ్ భార్య భార్గవి అనేక అడ్డంకులను దాటుకుని టికెట్ కైవసం చేసుకోగలిగింది. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తనయ సిరి సహస్ర సాంకేతిక కారణాల వల్ల మేయర్ టికెట్ కు అర్హత కోల్పవడంతో భార్గవికి అవకాశం అందివచ్చింది. భార్గవి మామయ్య అవనాపు సూరిబాబు గతంలో విజయనగరం మున్సిపల్ ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక

# శ్రీ కోట దుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అచ్చెం నాయుడు

**పాలకొండ,అక్టోబర్ 16, మనసులో మాట:**
స్థానిక శ్రీ కోట దుర్గమ్మ, దసరా మహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు శుక్రవారం రాత్రి 8:30 గంటలకు అమ్మవారిని సందర్శించుకున్నారు ఆలయ అర్చకులు



దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఆలయం మర్యాదలతో ఆయన ఆహ్వానించి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆస్థానంలో ఆశీర్వచనాలు నిర్వహించి అమ్మవారి ఫోటోలు తో అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాలకొండ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయనగరం జడ్పీ ఛైర్పర్సన్ రేసులో కళా వెంకట్రావు కోడలు సంధ్య?

**విజయనగరం, అక్టోబర్ 16 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**
విజయనగరం జిల్లా పరిషత్తు జడ్పీ ఛైర్పర్సన్ పదవికి టీడీపీ సీనియర్ రాజకీయవేత్త, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు కోడలు సంధ్య పోటీ చేయనున్నారని విశ్వసనీయ సమాచారం. ఆమె టిడిపి యువనేత కిమిడి మల్లిక్ నాయుడు సతీమణి. చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని గుర్ల లేదా గరివిడి జడ్పిటిసిగా టీడీపీ నుంచి పోటీ చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీ తరఫున సీనియర్ రాజకీయ నాయకులు



బొత్స సత్యనారాయణ తన కుమార్తె బొత్స అనూషను జడ్పీ ఛైర్మన్ పదవికి పోటీ చేయనున్నారని ప్రకటించారు. రెండున్నరేళ్ల క్రితం జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో చీపురుపల్లి నియోజకవర్గం నుంచి రాజకీయ ఉద్దండులు నేతలైన కళా, బొత్స పోటీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో చీపురుపల్లి నియోజకవర్గం అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ పదవికి మళ్లీ ఇద్దరు నేతలు పరోక్షంగా తలపడటానికి సిద్ధమవుతుండటం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# నక్కపల్లి ఎంపీపీ పీఠంపై ముగ్గురు నేతల గురి!

- భార్యలను బరిలోకి దించేందుకు పావులు.. రేబాకపైనే అందరి చూపు!
- జనరల్ మహిళ రిజర్వేషన్‌తో వేడెక్కిన నక్కపల్లి రాజకీయాలు

**నక్కపల్లి, అక్టోబరు 16 (మనసులో మాట) :**
మండలంలో స్థానిక ఎన్నికల రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరుగుతున్నాయి. ఎంపీపీ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రధాన పార్టీలకు చెందిన ఆశావహ నాయకులు తమ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. నేరుగా ఎన్నికల బరిలోకి దిగే అవకాశం లేకపోవడంతో తమ సతీమణులను ఎంపీటీసీలుగా గెలిపించి, తద్వారా ఎంపీపీ పీఠాన్ని దక్కించుకోవాలనే దిశగా పావులు కదుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. దీంతో మండలంలో ఎంపీటీసీ స్థానాల ఎంపికపై ఆసక్తికర చర్చ మొదలైంది.

**ముగ్గురు నేతలు.. ఒకే లక్ష్యం!**
నక్కపల్లి మండలంలో టీడీపీ, జనసేన, వైసీపీలకు చెందిన ముగ్గురు ముఖ్య నాయకుల పేర్లు ఎంపీపీ పదవి ఆశావహులుగా వినిపిస్తున్నాయి. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వెలగా సుధాకరరావు, వైసీపీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వీసం నారాయణరావు (నానాజీ) తమ సతీమణులను ఎంపీపీ పీఠంపై కూర్చోబెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముగ్గురూ ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులు కావడం, వారి స్వగ్రామాల్లో ఎంపీపీ పదవికి అను




కూలంగా రాజకీయ సమీకరణాలు లేకపోవడం ఈ పోటీని మరింత ఆసక్తికరంగా మార్చినట్లు తెలుస్తోంది. దీంతో తమకు అనుకూలమైన ఇతర గ్రామాల ఎంపీటీసీ స్థానాలపై వారు దృష్టి సారిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**స్వగ్రామాల్లో సహకరించని రిజర్వేషన్లు!**
ఎంపీపీ పదవిని ఆశిస్తున్న నాయకులకు వారి స్వగ్రామాల్లోని ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు అనుకూలంగా లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తమకు ఉన్న బంధుత్వాలు, పరిచయాలు, రాజకీయ అనుబంధాలను పరిగణనలోకి తీసుకుంటూ ఇతర సెగ్మెంట్లలో పోటీ చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రెండు మూడు పంచాయతీలను కలిపి ఒక ఎంపీటీసీ సెగ్మెంట్‌గా ఏర్పాటు చేసిన ప్రాంతాలపై ఆశావహులు ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. విస్తృత పరిధి, గ్రామాల మధ్య ఉన్న పరిచయాలు, అనుకూలమైన ఓటర్ల సమీకరణాలు తమకు కలిసి వస్తాయని వారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**డొంకాడ.. దోసలపాడు.. రేబాకపై గురి!**
ప్రస్తుతం డొంకాడ, దోసలపాడు, రేబాక ఎంపీటీసీ సెగ్మెంట్లు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డొంకాడ ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో జి. జగన్నాధపురం పంచాయతీ ఉండగా, దోసలపాడు సెగ్మెంట్ పరిధిలో చీడిక, ముకుందరాజుపేట పంచాయతీలు ఉన్నాయి. రేబాక ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో రమణయ్యపేట, గుల్లిపాడు పంచాయతీలు ఉన్నాయి. ఈ మూడు సెగ్మెంట్లలో తమకు అనుకూలమైన స్థానాన్ని ఎంచుకునేందుకు ఆశావహులు సమాలోచనలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, వీరందరి దృష్టి ప్రధానంగా రేబాక ఎంపీటీసీ స్థానంపైనే ఉందన్న చర్చ మండల రాజకీయాల్లో ఆసక్తిని పెంచుతోంది.

**ఓటర్ల తీర్పుపైనే ఎంపీపీ భవితవ్యం!**
జనరల్ మహిళ రిజర్వేషన్ నేపథ్యంలో ఎంపీపీ పీఠాన్ని దక్కించుకోవాలనే ఆశావహుల వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రచారంలో వినిపిస్తున్న పేర్లలో ఎవరెవరు తమ సతీమణులను ఎన్నికల బరిలోకి దింపుతారు? ఏ ఎంపీటీసీ సెగ్మెంట్‌ను ఎంచుకుంటారు? ఆయా గ్రామాల ఓటర్లు ఎవరికి మద్దతుగా నిలుస్తారు? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మొత్తానికి.. నక్కపల్లి మండలంలో ఎంపీపీ పీఠం కోసం సాగుతున్న ఈ రాజకీయ చదరంగంలో ఆశావహుల ఎత్తులు ఎలా ఉంటాయో, ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే!

# వృధా నీటితో గ్రే వాటర్ ప్లాంట్ నిర్మాణం

- తెనుగుపూడి గురుకులంలో పనులు ప్రారంభం
- విద్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ ఎం. శివప్రసాద్



**దేవరాపల్లి, అక్టోబర్ 16, (మనసులో మాట) :**
గురుకుల విద్యాలయంలో విద్యార్థులు వినియోగించగా వచ్చే వృధా నీటితో గ్రే వాటర్ ప్లాంట్ (మలిన నీటి పునరుద్ధరణ) నిర్మాణ పనులను పక్కాగా చేపట్టాలని రాష్ట్ర పంచాయితీరాజ్ అడిషనల్ కమీషనర్ ఎం. శివ ప్రసాద్ ఆదేశించారు. దేవరాపల్లి మండలం తెనుగుపూడిలోని డా. బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. స్థానిక విద్యాలయంలో ఆయన ఆదేశాలతో చేపడుతున్న గ్రే వాటర్ ప్లాంట్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికార్లుకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర పంచాయితీరాజ్ అడిషనల్ కమీషనర్ ఎం. శివ ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక గురుకుల విద్యాలయంలో విద్యార్థులు స్నానాలు, బట్టలు ఉతికిన వృధా నీటిని ఫిల్టర్ చేయడానికి రెండు ఫిల్టరేషన్లను చాంబర్లను నిర్మిస్తున్నామన్నారు. శుద్ధి చేసిన నీటిని నిల్వ చేసి విద్యాలయ ప్రాంగణంలో నాటిన మొక్కల పెంపకానికి వినియోగించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విధంగా చేపట్టడంతో విద్యాలయ పరిసరాలు పరిశుభ్రతతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడే దోహదపడుతుందన్నారు. విబిజీ రామ్ పథకం నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఆయన వెంట క్లస్టర్ ఏపీడీ బి. శ్రీనివాస్, వీబీ జీ రాంజీ ఏపీవో వై. రుక్మిణీదేవి, ఈసీ వెంకటేష్, ప్లాంటేషన్ సూపర్వైజర్లు శ్రీనివాస్, సురేష్ స్థానిక గురుకులం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అడప వలస లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

**డుంబ్రిగూడ అక్టోబర్ 16, మనసులో మాట:**
మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో తక్షణమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తామర్ల సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అడపవలస గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణాలు చెప్పట్టి కొన్ని సంవత్సరాలు అవుతున్న సీసీ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించలేదని అన్నారు. దీంతో సీసీ రోడ్డు మధ్యలోనే వర్షపు నీరు, వీధి కుళాయిల నీరు పోతుందని ఫలితంగా సీసీ రోడ్డు ధ్వంసమయ్యే పరిస్థితి ఏర్పడిందని



అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకుని అడపవలస గ్రామంలో డ్రైనేజీ మంజూరుచేసిసీసీరోడ్డుకురెండువైపుల డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు చెద్ద రమేష్, మాజీ వార్డు సభ్యులు చెద్ద మంజుల, తామర్ల పాపారావు, తామర్ల సుకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన బీజేపీ నాయకుడు అట్టాడ రాజేష్

**టెక్కలి, అక్టోబర్ 16 (మనసులో మాట) :**
నందిగాం మండలం పెద్ద లవునిపల్లికి చెందిన అట్టాడ రాజేష్ బీజేపీ పార్టీని వీడి శుక్రవారం శ్రీకాకుళం లో మాజీ పీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సెంట్రల్ మెంబర్ గిడుగు రుద్రరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రుద్రరాజు కండవ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాజేష్ నందిగాం జడ్పీటీసీ గా గత ఎన్నికల్లో పోటీచేసారు. కష్ట పడి పనిచేసే వారికి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ లో మంచి భవి



ష్యత్ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సనపల అన్నాజీ రావు,జిల్లా కాంగ్రెస్ పరిశీలకులు మీసాల సుబ్బన్న, టెక్కలి నియోజకవర్గం నాయకులు కోత మధుసూదన రావు ,చింతాడ దిలీప్, కోట శంకర్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కోటదుర్గమ్మ సన్నిధిలో సామూహిక అక్షరాభ్యాసాలు



**పాలకొండ, అక్టోబర్ 16, మనసులో మాట :**

శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయం లో దసరా శరన్నవ రాత్రులు 6వ రోజు శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయం లో సామూహిక అక్షరాభ్యాస మరియు కుంకుమ పూజలు చేస్తున్న అశేష భక్తజనులు
యా దేవ సర్వభూతేషు విద్యా రూపేణ సంస్థితా ।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః ॥

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాల్గొన్న డోల్ అప్పన్న పరిష్కా బందోబస్తు నిర్వహించారు డి.ఎస్.పి రాంబాబు పర్యవేక్షణ నిరంతరం చేస్తూ ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో ఒకరు మృతి

**శృంగవరపుకోట, అక్టోబర్ 16: (మనసులో మాట )**



జామి మండలం, జి.సింగవరం గ్రామానికు చెందిన మద్దిల ఈశ్వరమ్మ భర్త రామకృష్ణ, వయస్సు 45 సం., అను ఫిర్యాది యొక్క కుమారుడు రాడ్డు బైండింగ్ పనులు చేస్తుంటాడు, తేదీ 16.10.2026 దిన ఉదయం సుమారు 7.15 గంటల సమయంలో దేవాడ గ్రామంలో గంతకోర శ్రీను అను వ్యక్తి ఇంటి స్లాబ్ నిమిత్తం పని చేయు క్రమములో ఇనుప రాడ్డు పట్టుకుని కటింగ్ చేస్తుండగా, ఇనుప కటింగ్ మెషిన్ వైరుకు ఎలక్ట్రికల్ జాయింట్ ఉండడం వలన ఆ రాడ్డు పై పడి కరెంట్ పాస్ అవ్వడం వలన మృతుడు మద్దిల రమణ తండ్రి రామకృష్ణ, వయస్సు 33 సం., ఒక్కసారిగా ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ షాక్ తగిలి పడిపోగా, అతనిని వెంటనే వియ్యంపేట పి హెచ్ సి కు తీసుకుని వెళ్ళి ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన చికిత్స నిమిత్తం కొత్తవలస సంజీవని ఆసుపత్రి కి తీసుకుని వచ్చేసరికి అతడు మరణించాడు అని ఇచ్చిన ఫిర్యాదు పై కొత్తవలస పోలీస్ లు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## చదువుల తల్లి సరస్వతి దేవి పూజ

**ఎలమంచిలి, సెప్టెంబర్ 16, మనసులో మాట,**



పట్టణంలో టిడ్కో కాలనీలో జరుగుచున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ల్లో భాగంగా శుక్రవారం నాడు మూల నక్షత్రం సరస్వతీ దేవి అలంకరణలో అమ్మ వారూ దర్శనం ఇవ్వటంతో దుర్గా మండపాల్లో విద్యార్థులు పాల్గొని సరస్వతి దేవి పూజల ఆచరించారు. దీనిలో భాగంగా టిడ్కో కాలనీలో కూడా సరస్వతి పూజలు భారీగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, భవద్గీత పుస్తకాలు, పెన్నులు కమిటీ వారు పంపిణీ చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సతుల కోసం...... పతుల పాట్లు.....సీట్ల కేటాయింపులో మహిళల ముందంజ.....

- శాసనసభ్యులతో లాబీయింగ్....
- సమయం తక్కువ..... అభ్యర్థుల్లో బీపీ ఎక్కువ.....
- కూటమిలో ఆశావాహులు మరింత అధికం....
- ఒకవైపు బుజ్జగింపులు..... మరోవైపు హామీలు......
- పెరుగుతున్న అసమ్మతివాదులు......
- పూర్తిస్థాయిలో బీఫారం జారీ కాకపోవడం కోసమెరుపు......
- ఇది ప్రస్తుత స్థానిక ఎన్నికల పరిస్థితి.....

**మల్కాపురం: అక్టోబర్ 16: (మనసులో మాట)**



విశాఖ స్థానిక ఎన్నికల సమరం షురూ కావడంతో కూటమి అధిష్ఠానం సీట్ల కేటాయింపులో మహిళలకు అధిక శాతం రిజర్వేషన్ కల్పించడంతో సతుల కోసం పతులు నాన అగచాట్లు పడుతూ స్థానిక శాసనసభ్యులను ప్రసన్నం చేసుకున్నందుకు నిరంతరం వారి కార్యాలయాల చుట్టే తిరుగుతూ సిగ పాట్లు పడుతున్నారు.

**సమయం తక్కువ.......**

నామినేషన్ వేసేందుకు సమయం తక్కువ ఉండడంతో అభ్యర్థులు శాసనసభ్యుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఆశావాహులు మరింత అధికమవుతున్నారు. కూటమితో పాటు, వైఎస్ఆర్సిపి పార్టీలో కూడా శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎంపికైన అభ్యర్థులపై పేర్లను ఖరారు కాక పోవడంతో మరింత ఉత్కంఠ రేపుతుంది. మరోవైపు ఆశావాహులు ప్రతిక్షణం ఏ పేర్లు ప్రకటిస్తారో అన్న ఆందోళన చెందుతూ బీపీలు పెంచుకుంటున్నారు.

**ఆశావాహులు అధికం.......**

స్థానిక సమరానికి అన్ని పార్టీలలో ఆశావాహులు మరింత అధికం కావడంతో ఎవరికి ఇస్తే మిగతావారు అలుగుతారో అన్న, ఉత్కంఠ రేగుతుంది. ఒకవైపు మహిళలకు మరోవైపు రిజర్వేషన్లతో, అన్ని పార్టీల్లో ఇన్చార్జులు, శాసనసభ్యులు సతమతమవుతూ ఎంతవరకు న్యాయం చేయాలో అన్న సమాలోచన లో పడుతూ ఎవరికీ చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.

**పెరుగుతున్న అసమ్మతివాదులు.....**

ఈ స్థానిక ఎన్నికలకు ఆసవాహకులు ఎక్కువ కావడంతో టికెట్ ఆశించిన వారు టిక్కెట్టు దక్కకపోవడంతో అసమ్మతివాదులుగా ( ఇండిపెండెంట్) అభ్యర్థులుగా పోటీలో నిలిచేందుకు సుముఖం చూపుతున్నట్లు తెలుస్తోంది. అప్పుడు అసమ్మతివాదం పెరిగి

ఓట్లను చీల్చే పరిస్థితి ఏర్పడతాయి అన్న ఆందోళన కూడా వివిధ పార్టీల అధిష్టానం లో ఉంది.

**పూర్తిస్థాయిలో బీఫారం పట్టా లు జారీ కాలేదు......**

కేవలం స్థానిక సమరానికి సిద్ధమయ్యేందుకు అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు రెండు రోజులే (శని, ఆది) మిగిలి ఉండడంతో మరోవైపు పూర్తిస్థాయిలో అభ్యర్థుల బీఫారం పట్టాలు జారీ కాకపోవడంతో ఆశావాహుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

ఒకవైపు బుజ్జగింపులు.... మరోవైపు హామీలు...... ఈ ఎన్నికలకు ప్రతి పార్టీలో ఆశావాహులు ఎక్కువ కావడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీకి ఎన్నో సేవలు అందించామంటూ టికెట్టు దక్కపోతే రెబల్ గా మారి పోటీలో నిలబడి ప్రజల మధ్యకు వెళ్తామంటూ చాలామంది నాయకులు కలకండిగా చెప్పి వేయడంతో పార్టీ అధిష్టానంతో పాటు స్థానిక ఇన్చార్జిలు, శాసనసభ్యులు, బుజ్జగింపుల పనిలో పడ్డారు. మరోవైపు నామినేటెడ్ పదవులు కట్టబెడతామంటూ హామీలు ఇస్తున్నారు.

## చక్కెర పరిశ్రమను ఆదుకుని రైతులను ఆదుకోవాలి.. రైతు సంఘం డిమాండ్

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. వి. వి. ప్రసాద్ డిమాండ్

**విజయవాడ, అక్టోబర్ 16,మనసులో మాట :**



ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ హనుమాన్ పేటలో దాసరి భవన్ లో వెలగపూడి ఆజాద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కె.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ,రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని తెలిపారు.

పక్క రాష్ట్రాల వలే టన్ను చెరకుకు 500 రూపాయలు మద్ద ధర రాష్ట్రం ప్రభుత్వం ఇవ్వాలి.

పెరిగిన పంచదార ధరకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను టన్నుకు 5000 రూపాయలు ఇవ్వాలి. చెరుకు పంటకు కావలసిన ఆధునీకరణ యంత్రా పరికరాలు సబ్సిడీతో రైతులకు సరఫరా చేయాలి.

డిమాండ్ చేసిన చెరకు రైతుల సంఘం రౌండ్ టేబుల్ సమావేశం.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాలు,ఫ్యాక్టరీలు పరిధిలో ప్రముఖులు రైతులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి నెట్ట వేయబడిందని ఒకప్పుడు రాష్ట్రంలో 29 ఫ్యాక్టరీలు ఉండగా నేడు మూడు ఫ్యాక్టరీలకు మాత్రమే పరిమితం అయిందని కే.వి.బి. ప్రసాద్ గుర్తు చేశారు.సహకార రంగంలో నడిచే ఫ్యాక్టరీలను ప్రభుత్వం పూర్తిగా నిస్సహాయక స్థితికి నెట్టివేయబడిందని లిక్విడేషన్ స్థితిలోకి దిగదార్చాయని వాటిని పునరుద్ధరించాలని సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వైట్ కేశవరావు డిమాండ్ డిమాండ్ చేశారు.

ఎల్ నినో భూతం చూపి 2027 28 క్రషింగ్ సీజన్లో సంకిలి ఈ ఐడి ప్యారి షుగర్ ఫ్యాక్టరీని మూసివేస్తామనే యాజమాన్య ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకొని రైతులకు భరోసా ఇవ్వాలని నిష్టల సూర్య ప్రకాష్ భుక్తా సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తీర్మానం ప్రవేశ పెట్టారు.

**సమావేశ తీర్మానాలు**

1. రాష్ట్ర ప్రభుత్వం టన్నుకు 500 రూపాయలు మద్దతు ఇవ్వాలి.
2. పెరిగిన పంచదార ధరకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం టన్నుకు 5000 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలి.
3. చెరకు నరుకుడు,రవాణా ఖర్చులతో పాటు అవసరమైన మేరకు చెరకు పంట సాగుకు కావలసిన యాంత్ర పరికరాలు 75శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయాలి.
4. కేంద్ర ప్రభుత్వం మద్ద ధరకు ప్రామాణికంగా గతం వలె 8.5% రికవరీ ప్రాతిపదికి మద్దతు ధర ప్రకటించాలి.
5. అనకాపల్లి జిల్లా చోడవరం ఫ్యాక్టరీని పునరుద్ధరణ చేయాలి.
6. సహకార చక్కెర మిల్లుల అమ్మివేయాలని ఆలోచనను విరమించుకొని ఆ స్థానంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమను ఏర్పాటు చేయాలి.

పై తీర్మానాల అమలు కోసం ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావడానికి వ్యవసాయ శాఖ మంత్రి,పరిశ్రమల శాఖ మంత్రులకు, కమిషనర్లకు వినతి పత్రాలు సమర్పించాలి.

చెరకు పంట పండించే ప్రాంతాలలో గల పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్లకు,అసిస్టెంట్ కెన్ కమిషనర్లకు రైతుల సంతకాల సేకరణచేసి మెమోరండాలు సమర్పించాలి.

రౌండ్ టేబుల్ సమావేశానికి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య ఆహ్వానించగా వివిధ రైతు సంఘాల నాయకులు మర్రెడ్డి వెంకటరెడ్డి, సత్య వెంకటేశ్వర శర్మ,సిహెచ్ తిమ్మారెడ్డి,వేమూరి రత్నగిరి, రెడ్డిపల్లి అప్పలరాజు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు,కిమిడి మాధవరావు,తుమ్మలపల్లి రఘు తదితరులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లీడు యల్ల మందారావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

మనసులోమాట KANCHARLA

# ఎన్నికల వేళ రౌడీషీటర్ల హవా..బర్మా క్యాంపు కేంద్రంగా సిండికేట్..

- టికెట్ల కోసం ఒత్తిళ్లు, వసూళ్ల ఆరోపణలు..
- డబ్బులు ఇవ్వకపోతే ప్రచారానికి అడ్డుకుంటామంటూ బెదిరింపుల ప్రచారం






**ఎన్ఏడి,మనసులోమాట,అక్టోబర్ 16:**

జీవీఎంసీ ఎన్నికల సమరం ఊపందుకుంటున్న వేళ నగరంలో రౌడీషీటర్లు, నేరచరిత్ర ఉన్న వ్యక్తుల కదలికలు రాజకీయ వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పలువురు నేరచరిత్ర ఉన్న వ్యక్తులను వెంట పెట్టుకుని కొందరు స్థానిక నాయకులు కార్పొరేటర్ టికెట్ల కోసం పార్టీలపై ఒత్తిడి తెస్తున్నారనే ప్రచారం సాగుతోంది. మరోవైపు ఎన్నికల బరిలోకి దిగుతున్న అభ్యర్థులను బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బర్మా క్యాంపు, నగర శివారు ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని కొందరు నేరచరిత్ర ఉన్న వ్యక్తులు ఒక వర్గంగా ఏర్పడి అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. తమకు డబ్బులు చెల్లించకపోతే ప్రచారానికి అడ్డంకులు సృష్టిస్తామని హెచ్చరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బర్మా క్యాంపులో 'పెద్దమనిషి'గా చలామణి అవుతున్న ఓ వ్యక్తి చుట్టూ రౌడీషీటర్ల కదలికలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. సదరు వ్యక్తి గతంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురు నిరుద్యోగ యువత నుంచి భారీగా డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కుటుంబ, ఆస్తి వివాదాలను పరిష్కరిస్తానంటూ ఇరువర్గాల మధ్య జోక్యం చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఆస్తులను హామీగా చూపించి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని తిరిగి చెల్లించకపోవడంతో ఆస్తుల స్వాధీనం కోసం బ్యాంకు అధికారులు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం సైతం ఉంది. ఇదే సమయంలో స్థానిక ఎన్నికలను ఆసరాగా చేసుకుని భారీగా డబ్బులు వసూలు చేసేందుకు సదరు వ్యక్తి తన అనుచరులను రంగంలోకి దింపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రౌడీషీటర్లకు మద్యం అందించి వెంట తిప్పుకుంటూ అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన అభ్యర్థులు, మహిళా అభ్యర్థులు ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. సదరు వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో గతంలో పలు కేసులు నమోదైనప్పటికీ ఇప్పటివరకు రౌడీషీట్ తెరవకపోవడంపై కూడా స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గతంలో రౌడీషీట్ తెరవాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ రాజకీయ కారణాలతో అది నిలిచిపోయిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి వివరణ వెలువడాల్సి ఉంది.

**పోలీసుల నిఘా పెంపు...**

ఇదిలా ఉండగా జీవీఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పోలీసులు అప్రమత్తమవుతున్నారు. నేరచరిత్ర ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా పెంచడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు, ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, బెదిరింపులు లేదా ఇతర అక్రమ మార్గాలను ఉపయోగించినా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రౌడీయిజం, ధన ప్రభావానికి తావులేకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్లాస్టిక్ రాక్షసుడిని తరిమే బాహుబలులు కావాలి కౌన్సిలర్లుగా.....

**నర్సీపట్నం మనసులోమాట,అక్టోబర్ 16:**



పురాణాల ప్రకారం మహిషాసురుడు అనే రాక్షసుడి ఆగడాలతో ముల్లోకాలు అల్లాడిపోయాయి. అతడి ఆగడాలను అరికట్టేందుకు దేవతలంతా ఏకమయ్యారు. దుర్గాదేవి అనేక ఆయుధాలతో యుద్ధం చేసి మహిషాసురుడిని సహకరించి ముల్లోకాలకు విముక్తి కలిగించింది. నేడు ప్లాస్టికాసురుడితో జిల్లాలోని పురపాలికలు విలవిలలాడుతున్నాయి. నాడు మహిషాసురుడు దేవతలకు సవాల్ విసిరితే నేడు ప్లాస్టిక్ రాక్షసుడు పర్యావరణానికి సవాల్ విసిరాడు. అన్ని పట్టణాల్లో కాలుష్యాన్ని సృష్టించాడు. ప్రజల్ని రోగాలబారిన పడేస్తున్నాడు. మానవ మనుగడను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాడు.

ప్లాస్టిక్ రాక్షసుడిని తరిమేయడానికి కొత్తగా కత్తులు, ఖడ్గాలు అక్కర్లేదు. దుష్టశక్తి ఎంత బలమైనదైనా సంకల్పం, సమష్టి కృషి ఉంటే తలవంచక తప్పదు. కొత్తగా ఎన్నికకాబోయే ఒక్కోవార్డు కౌన్సిలర్ ఒక్కో సేనాధిపతిగా మారాలి. సమరభేరి మోగించాలి. అనర్థాలపై ప్రజల్లో చైతన్యం పెంచాలి. ప్రతి ఇంటి నుంచి తడిపొడి చెత్తలను వేర్వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించేలా ప్రోత్సహించాలి. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను అందుబాటులో ఉంచాలి. నర్సీపట్నంలో రోజుకు 30 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. దీంట్లో తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వ్యర్థాలు వందల వందల కిలోల్లో చేరుతున్నాయి. మురుగు కాలువలకు ఇప్పుడీ వ్యర్థాలే పెద్దశత్రువుగా మారాయి.

2017 జూన్ 5 నుంచి నర్సీపట్నంలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తూ అప్పటి పాలకవర్గం తీర్మానించింది. 2022లో కేంద్రం ఆదేశాల అనుగుణంగా నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయినప్పటికీ నిషేధం తూతూమంత్రంగానే అమలైంది. ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించేలా చైతన్యం రగిలించేలా కార్యక్రమాలు విరివిగా నిర్వహించాల్సి ఉన్నా మొక్కుబడిగానే సాగుతున్నాయి. బలిఘట్టం హైస్కూలు, నర్సీపట్నంలోని ముస్లింబడి హైస్కూల్, పెదబొడ్డేపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయం తమ ప్రాంగణాలను వాటి బాధ్యులు ప్లాస్టిక్‌రహితంగా ప్రకటించి ఆచరిస్తున్నారు. ఎన్టీఆర్ మినీస్టేడియం వాకర్‌స్‌క్లబ్ సభ్యులు ప్లాస్టిక్ నిషేధం కోసం శ్రద్ధ చూపుతున్నారు.

జిల్లాలోని ఎలమంచిలి పట్టణంలోనూ ప్లాస్టిక్ నిషేధం ఉత్తుత్తి హామీగానే మిగిలిపోయింది. రెండు పట్టణాల్లో కొత్తగా ఏర్పడబోయే పాలకవర్గాలు పట్టణాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి. కౌన్సిలర్లంతా వచ్చే ఏడాది దసరా సంబరాల్ని పరిశుభ్రమైన వీధుల్లో, ప్లాస్టిక్ రహిత పరిసరాల్లో నిర్వహించాలన్నది ప్రజల ఆకాంక్ష. కొత్తగా ఎన్నికయ్యే కౌన్సిలర్లు ముందు అసలు పరీక్ష ఇదే. ఇప్పటి నుంచి ఇందుకు అవసరమైన కార్యాచరణతో సిద్ధం కావాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు.

# విజయనగరం కార్పొరేషన్‌లో కొలిక్కిరాని సీట్ల పంపకం

**విజయనగరం, అక్టోబర్ 16**
**(మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**



విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వేళ కూటమిలో సీట్ల సర్దుబాటు వ్యవహారం ఆసక్తికర మలుపు తిరిగింది. తెలుగుదేశం , జనసేన పార్టీల మధ్య జరుగుతున్న సీట్ల పంపక చర్చలు ఇప్పటివరకు కొలిక్కిరాలేదని విశ్వసనీయ వర్గాల సమాచారం.

కూటమి ధర్మాన్ని గౌరవిస్తూనే, తమ పార్టీకి పట్టున్న స్థానాలను కేటాయించాలని జనసేన నాయకత్వం గట్టిపట్టుదలతో ఉంది. అయితే, టీడీపీ తరపున ఆఫర్ చేస్తున్న తక్కువ స్థానాల సంఖ్య పట్ల జనసేన వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. తమ పార్టీ బలాన్ని, క్షేత్రస్థాయిలో ఉన్న కేడర్ ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని.. కేవలం తక్కువ సీట్లతో సరిపెట్టుకోవడం సాధ్యం కాదని ఆ పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో, ఇరు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతున్నప్పటికీ.. పట్టు వీడకపోవడంతో విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని 18 స్థానాల్లో 'స్నేహపూర్వక పోటీ' కి జనసేన సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, స్థానిక రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ 'స్నేహపూర్వక పోటీ' నిర్ణయం కూటమి విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

# 27 పంచాయతీల్లో సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**దేవరాపల్లి, అక్టోబర్ 16,**
**(మనసులో మాట) :**



మండలంలోని 27 పంచాయితీలకు సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఎన్.జి.నగరం ఎస్సీ మహిళ, రైవాడ, ముషిడిపల్లి, తారువ, కలిగొట్ల, చింతలపూడి, దేవరాపల్లి, నాగయ్యపేట, చింతలపూడి, జనరల్ రాగా, చిననందిపల్లి, ములకలాపల్లి, వాకపల్లి, మారేపల్లి, బిసి కాగా, కొత్తూరు ముత్యాలమ్మపాలెం, ఏ. కొత్తపల్లి, బోయిలకింతాడ, తిమిరాం, బీసీ మహిళ కాగా, కాశీపురం ఎస్సీ, వాలాబు ఎస్ టి, గరిశింగి ఎస్ టి మహిళకు, తెనుగుపూడి, ఎం.అలమండ, వేచలం, తామరబ్బ, పెదనందిపల్లి, కొత్తపెంట, వెంకటరాజుపురం, జనరల్ మహిళ కు సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఏ ఆర్ ఓ, ఎంపీడీవో ఎస్ కిరణ్ వరప్రసాద్ తెలిపారు.

# అర్థరాత్రి అడ్డగించి.. చంపుతామని బెదిరించి..

- దోపిడీ కేసులో ముగ్గురు అరెస్ట్

**చీపురుపల్లి, అక్టోబర్ 16**
**(మనసులో మాట):**



ప్రాణభయం కలిగించి డబ్బులు బలవంతంగా తీసుకున్న కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు చీపురుపల్లి ఎస్ఐ పి. ఉమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి బాధితుడు హరిబాబు టాటా మ్యాజిక్ వాహనంపై గరివిడి మండలం శివరాం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా, చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రెడ్డిపేట-తోటపల్లి కాలువ వద్ద సెటగోపం కార్తీక్, అలజంగి కార్తీక్, దుర్గాప్రసాద్ అడ్డగించి, ప్రాణభయం కలిగించి అతని వద్ద ఉన్న డబ్బులను బలవంతంగా తీసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ ఘటనపై చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, ఘటనతో సంబంధమున్న ఇతర నిందితులను కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్ఐ వెల్లడించారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం... అదే మా ఆదర్శం... సంచలన తెలుగు దిన పత్రిక

# దేశానికి పోషకాహార భద్రత అవసరం



**విశాఖపట్నం అక్టోబరు 16**
**మనసులో మాట, :**

అధిక దిగుబడినిచ్చే పంటరకాలను ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలో ఆహారభద్రత సాధించినప్పటికీ, పోషకాహార భద్రత అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్త డాక్టర్ అనంతన్ తెలిపారు. గీతం డీమ్డ్ వర్సిటీలో 'సుస్థిర పోషకాహార భవిష్యత్తు కోసం వినూత్న ఆహారవ్యవస్థలు' అనే అంశంపై మూడురోజుల పాటు జరిగిన జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త అనంతన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత్‌లో పోషకాహార లోపాన్ని నివారించడానికి ఇప్పటివరకు 200 కంటే ఎక్కువ బయోఫోర్టిఫైడ్ (జీవశక్తివంతమైన) పంటరకాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు, డైరెక్టర్ ప్రొఫెసర్ సి.కవిత, విభాగాధిపతి డాక్టర్ నీరజ్‌కుమార్ మిశ్రా మాట్లాడారు. భారతదేశంలో ఫుడ్ సంబంధిత పరిశ్రమల్లో పెరుగుతున్న అవకాశాలను వివరించారు. ఈ మేరకు ఉత్తమ పరిశోధకులు, పోస్టర్ ప్రెజెంటేషన్, ఫుడ్ ఇన్నోవేషన్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు, అవార్డులు అందజేశారు.

# అరాచక శక్తులపై నిఘా.....

- **ఎన్నికల వేళ అప్రమత్తమైన పోలీసులు**




**విశాఖపట్నం అక్టోబరు 16**
**మనసులో మాట, :**

: జీవీఎంసీ ఎన్నికల సమరం వేడెక్కుతున్న వేళ తెర వెనుక అసాంఘిక శక్తులు రెచ్చిపోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ప్రశాంతంగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలగకుండా రౌడీషీటర్లు, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు బైండోవర్ చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

ఎన్నికల నగారా మోగినప్పటి నుంచి కొందరు రౌడీషీటర్ల హడావుడి వార్డుల్లో మొదలైంది. ఇప్పటికే కొందరు నాయకుల వద్ద బౌన్సర్లుగా, ఎన్నికల వ్యవహారాల్లో వెంట తిరుగుతున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెడితే ఎన్నికలు ప్రశాంతంగా జరిగే అవకాశాలుంటాయి.

380 మందికి పైగా రౌడీషీటర్లు...: పోలీస్ కమిషనరేట్ పరిధిలో 380 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వీరిలో 180 మందికి పైగా ఇప్పటికే వివిధ కార్యకలాపాల్లో ఉన్నారు. ప్రతి ఆదివారం రౌడీషీటర్లకు సంబంధిత స్టేషన్ పరిధిలో జరిగే కౌన్సెలింగ్‌కు కొందరు డుమ్మా కొడుతున్నారు. పోలీసులు గట్టిగా అడగకుండా రాజకీయ నాయకులతో సిఫార్సులు చేయిస్తున్నారు. కొందరు రౌడీ షీటర్లు నాయకులకు బౌన్సర్లుగా వ్యవహరిస్తూ వెంట తిరగడమే దీనికి కారణం. గ్రేటర్ పరిధిలో ఆరు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించారు. మహారాణిపేటలోని 32వ వార్డు, కొబ్బరితోటలోని 38వ వార్డు ప్రజలతో పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖాముఖి పెట్టారు. ఎన్నికల సమయంలో పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలుంటాయని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో రాత్రి వేళ కూడా స్పష్టంగా దృశ్యాలు కనిపించే అత్యాధునిక డ్రోన్లతో గస్తీని పెంచనున్నారు. ప్రత్యేకంగా ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్లు, డ్రోన్, సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నారు. పలు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

# వైకాపా మేయర్ అభ్యర్థిగా వరుదు కల్యాణి పేరు ఖరారు

**విశాఖపట్నం అక్టోబరు 16**
**మనసులో మాట, :**



వైకాపా మేయర్ అభ్యర్థిగా వరుదు కల్యాణి పేరును ఆ పార్టీ ప్రకటించింది. ప్రస్తుతం వైకాపా తరఫున ఎమ్మెల్సీగా ఉన్నారు. ఈమె పదవీకాలం వచ్చే ఏడాది డిసెంబరు వరకు ఉంది. విశాఖలో బీసీలు అధికంగా ఉన్నందున వారికే సీటు కేటాయిస్తారని ముందు నుంచీ అనుకుంటున్నారు. ఆ క్రమంలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కల్యాణిని అభ్యర్థిగా ప్రకటించడం ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈమె వైకాపా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. విశాఖ రాజకీయాల్లో కొంత అనుభవం ఉండడం, సామాజికవర్గం పరంగానూ అంచనాలు వేసి ఈమెకు టికెట్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

గత ఎన్నికలకు భిన్నంగా ఈసారి మేయర్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఓటర్లు ఎన్నుకుంటారు. కార్పొరేటర్లతో సంబంధం లేకుండా మేయర్ సీటు దక్కించుకోవచ్చని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైకాపా వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం.

గత ఎన్నికల్లో జీవీఎంసీను వైకాపా సొంతం చేసుకుంది. నాడు మెజార్టీ స్థానాల్లో గెలుపొందింది. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదనే చర్చ సాగుతోంది. జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం అందరూ కూటమి ఎమ్మెల్యేలే. గత రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తరుణంలో అధికార కూటమి అభ్యర్థిని వైకాపా ఎలా ఢీకొంటుందో చూడాలి.

ఓటర్లు ఈసారి రెండు ఓట్లు వేయాలి. కార్పొరేటర్ అభ్యర్థికి ఒకటి, మేయర్ అభ్యర్థికి ఒకటి వేయాలి.

# అడగరు.. అడ్డు తగలరు..యథేచ్ఛగా కంకర తవ్వకాలు ..ట్రాక్టరుకు రూ.1,300 వసూలు

**శ్రీకాకుళం అక్టోబరు 16**
**మనసులో మాట,**



తొగిరి పంచాయతీ కొమ్మువలస గ్రామ పరిధిలో కంకర అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. కొన్ని రోజులకు వందల ట్రాక్టర్ల వరుస కడుతున్నా.. అధికారులు కనీసం అడిగే పరిస్థితి లేదు. నిబంధనలను తుంగలో తొక్కి 1 నుంచి 3 మీటర్ల లోతు వరకు తవ్వి తరలిస్తున్నారు. చెరువుల్లో నీరుండటంతో ఎత్తు ప్రదేశాలు, మెట్ట భూముల్లో తవ్వకాలు చేపడుతున్నారు. భారీగా గోతులు చేస్తుండటంతో కొన్నిచోట్ల నీరు చేరింది. దాహం తీర్చుకునేందుకు వెళ్లే పశువులు, అడవి జంతువులు అందులో పడితే తిరిగి బయటకు వచ్చే అవకాశం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- పొలాలను చదునుచేసి లేఅవుట్లుగా మారుస్తున్న కొందరు వ్యాపారులకు కంకర అవసరం. పునాదుల్లో వేసేందుకు స్థలాల యజమానులు కొనుగోలు చేస్తున్నారు. డిమాండ్ ఉండటంతో అక్రమార్కులు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతోంది. కొంతమంది వ్యవసాయ భూమిని కొనుగోలు చేస్తున్నారు. వాటిని చేపల చెరువుగా మార్చాలనుకుని అక్రమార్కులతో కుమ్మక్కవుతున్నారు. కొంత మొత్తం తీసుకుని తవ్వకాలకు పచ్చజెండా ఊపుతున్నారు.
- వ్యవసాయ భూమిని చెరువుగా మార్చాలంటే రెవెన్యూ, మత్స్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వారికి సీనరేజీ ఛార్జీలు చెల్లించాలి. ఇవేమీ పట్టించుకోకుండా నిబంధనలు అతిక్రమించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ట్రాక్టరు కంకర.. దూరం ఆధారంగా సుమారు రూ.1,300 వరకు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా నెలకు రూ.లక్షలు సంపాదిస్తున్నారు. అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- 'కంకర తవ్వకాలు మాకు సంబంధించిన అంశం కాదు. మైనింగ్ అధికారులకు చెప్పి, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.' అని తహసీల్దార్ రవి అన్నారు.

# తాకి చూడొచ్చు.. చరిత్రను తెలుసుకోవచ్చు.. అరుదైన పురాతన వస్తువులతో ప్రదర్శన

- **లుకేమియాతో బాధపడుతున్న విద్యార్థినికి ఆర్థిక సాయం కోసం.**





**విశాఖపట్నం అక్టోబరు 16**
**మనసులో మాట, :**

మ్యూజియంలలో సాధారణంగా ప్రాచీన వస్తువులను చూసే అవకాశమే ఉంటుంది. విశాఖలోని జీఆర్ యాంటిక్స్ ప్రదర్శనలో దగ్గరగా పరిశీలించి ప్రత్యేకతలను తెలుసుకోవచ్చు. పరవాడలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కె.గంగాధర్‌రావు 23 ఏళ్లుగా సేకరించిన సుమారు రెండు వేల అరుదైన పురాతన వస్తువులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. ఏయూలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతూ లుకేమియాతో బాధపడుతున్న గీతకు వైద్య సాయం అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

1950 నుంచి 1980 మధ్య ఉపయోగించిన పన్నెండు రకాల గ్రామ్‌ఫోన్లు, టైప్‌రైటర్లు, పురాతన మట్టి నీటి నిల్వ పరికరాలు, కంచు, రాగి, ఇత్తడితో కూడిన వంట పాత్రలు, పురాతన టెలివిజన్లు, 19వ శతాబ్దపు చక్రంతో తయారైన ఫ్యాన్, 1902కు చెందిన కిరోసిన్‌తో నడిచే ఫ్యాన్ సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. వీటితోపాటు ఎర్రచందనంతో రూపొందించిన బొమ్మలు, యుద్ధకాలపు కత్తులు, భారత రాజ్యాంగ ప్రతిరూపం, సంస్కృత రామాయణ గ్రంథం, 1990ల నాటి సినిమా పాటల పుస్తకాలు ప్రదర్శనలో ఉన్నాయి. తాళపత్ర గ్రంథాలు, 195 దేశాల కరెన్సీ నోట్లు, కాయిన్స్ మరో ప్రత్యేక ఆకర్షణ. దసపల్లా హిల్స్ రోడ్ నంబర్.1లోని గోకుల్ కృష్ణ పార్కు సమీపంలో ఉన్న భవనంలో ఈ నెల 18 వరకు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన ద్వారా వచ్చే ఆదాయంతో విద్యార్థిని వైద్యానికి సహాయం అందించడమే ఈ ప్రయత్నమని గంగాధర్‌రావు తెలిపారు.